
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 09, మే 2025 16 పేజీలు



## సర్వే చేసి నివేదికలను సిద్ధం చేయాలి



2లో...

# అంతటా అలర్ట్

భారత సైన్యానికి అభినందన వెల్లువలు

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

- సూర్యాపేట జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీలు
- ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో విజయోత్సవాలు
- అత్యవసర సేవల ఉద్యోగుల సెలవులు రద్దు
- కొనసాగుతున్న సంఘీభావ ర్యాలీలు

2లో..




## రాబోయే 4సం॥లలో.. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

2లో..

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నకిరేకల్. ప్రభాతవార్త .మే 08

గురువారం అయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.



2లో..

## అందరి చూపు పోచంపల్లి వైపే

భూదానోద్యమానికి నాంది పలికిన చరిత్రకైనా ప్రాంతం ... చేనేతకు ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రమైన పోచంపల్లిలో ఈనెల 15న ప్రపంచ సుందరీమణులు సందడి చేయనున్నారు.

- ప్రపంచ సుందరీమణుల కోసం ముస్తాబైన పోచంపల్లి
- శరవేగంతో టూరిజం పార్క్ పనులు
- దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలిస్తున్న టూరిజం అధికారులు
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో నిమగ్నమైన పోలీసులు

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:






## టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

16లో...




## పాకిస్తాన్‌కు ఇదే సరైన గుణపాఠం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

16లో...

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం చేస్తున్న పోరాటం అనన్య సామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.



# అంతట అలర్ట్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం లో ముష్కరులు దాడులకు పాల్పడి 26 మందిని కాల్చి చంపిన నేపథ్యంలో పక్షం రోజుల వ్యవధిలోనే భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర మూకల స్థావరాలపై నిప్పుల వర్షం క్షి పణులు, డ్రోన్లు తదితర ఆయుధాలతో పాకిస్తాన్లోని 9 ఉగ్ర స్థావరాలు భారత సైన్యంధ్వంసం చేసింది. పాకిస్తాన్ కు పట్టకుండా చేసింది. భారతదేశ సరిహద్దులకు అవతల 100 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంతో సుమారు 100 మంది ఉగ్రవాదులు చనిపోయారని పేర్కొంటున్నారు. పహల్గాం దాడికి ప్రతీకారము భారత సైన్యం ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడ్డారే తప్ప ఎక్కడ కూడా భారత సైన్యం పాకిస్తాన్ పౌరులపై దాడులకు పాల్పడలేదు. గురి తప్పకుండా ముష్కరులు తప్పించుకోకుండా స్కాల్ప్ హేమర్ ఆత్మాహుతి డ్రోన్లతో భారత్ దాడి భారత్ సైన్యం ఎక్కడ గీత దాటకుండా అమాయకులను చంపిన వారిని మాత్రమే హతమార్చాయి. పక్కా ప్రణాళికతో పాకిస్థాన్లోని ముష్కర్లను తుదముట్టించడంలో భారత సైన్యం చేసిన విరోచిత పోరాటాన్ని యావత్ దేశ ప్రజలంతా అభినందిస్తున్నారు. ఎక్కడ చూసినా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విజయోత్సవ సంబరాలను చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా పోలీస్ శాఖ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుంది. అత్యవసర సేవల ఉద్యోగుల సెలవులు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వము ఆదేశించింది. హైదరాబాదులో గురువారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలుచోట్ల సంఘీభావ ర్యాలీలు చేపట్టారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారము జాతీయ జెండాలతో ఎన్జీ కాలేజీ నుండి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రాష్ట్ర ప్రభుత్వము రద్దు చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించింది. ఎవరు భయభ్రాంతులకు గురికావద్దని ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే పోలీస్ విభాగానికి ఫిర్యాదు చేయాలని సూచించింది. అంతేకాకుండా వైద్యం పౌరసరఫరాలు విద్యుత్తు తదితర అత్యవసర సేవలు అందించే విభాగాలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తప్పుడు వార్తలను వదంతులు ప్రచారం చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని ఫేక్ న్యూస్ ను అరికట్టేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడంతో అంతట అలర్ట్ మొదలైంది. భారత సైన్యానికి సంఘీభావంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు.దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సూర్యాపేట జిల్లాలో పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. దీనిలో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా సెక్యూరిటీ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బస్టాండ్ లు, జాతీయ రహదారి, ఫ్లై ఓవర్లు, వ్యాపార సముదాయాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద హై సెక్యూరిటీ తనిఖీలు నిర్వహించామని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామనీ,ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసి 24 గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలు ఇచ్చామని,ముఖ్య పట్టణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామనీ అన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల దేశ భద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా సోషల్ మీడియా నందు అనుచిత పోస్టింగులు కానీ అనుచిత వ్యాఖ్యలు కానీ పెట్టొద్దు అని ,తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దు అని ఎస్పి కోరారు. సున్నితమైన పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని చట్టానికి లోబడి నడుచుకోవాలనీ అన్నారు. పౌరులను రెచ్చగొట్టేలా, మతాల మధ్య విద్వేషాలు కలిగేలా ఎవ్వరూ మాట్లాడవద్దు అని కోరారు. అనుమానితుల సమాచారం పోలీసు వారికి తెలియపరచాలనీ అన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయి నిఘా ఉంచినదని తెలిపినారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు. కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడం లో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు. శత్రు సేనలపై భారత సైన్యం విరోచిత పోరాటం అనన్య సామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాకిస్తాన్ దేశానికి సరైన గుణపాఠం అన్నారు. త్రివిధ దళాలు చూపిన ధైర్యసహసాలను చూసి దేశం గర్విస్తుందన్నారు. ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులు పాకిస్తాన్ కు కనువిప్పు కలగాలన్నారు.

# అందరి చూపు పోచంపల్లి వైపే

**భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:**

భూదానోద్యమానికి నాంది పలికిన చరిత్రకైనా ప్రాంతం ... చేనేతకు ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రమైన పోచంపల్లిలో ఈనెల 15న ప్రపంచ సుందరీమణులు సందడి చేయనున్నారు. ఈ పర్యటన కోసం గత 20 రోజులుగా టూరిజం పార్క్ ప్రాంగణంలో రంగులు వేస్తూ సుందరీకరణ చేస్తున్నారు. మ్యూజియం, హంపి, థియేటర్ గెస్ట్ గదులను అందంగా అలంకరిస్తున్నారు. అందాల భామలు చేనేత దుస్తులతో ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. చేనేత మ్యూజియంలో గోడలపై పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, నారాయణపేట, గద్వాల వస్త్రాలను తిలకించడానికి సిద్ధం చేస్తున్నారు. టూరిజం ప్రాంగణంలో చేనేత కార్మికులు తయారు చేసే వస్త్రాలను పరిశించేలా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసి చేనేత కార్మికులతో మాట్లాడే ఏర్పాట్లును చేస్తున్నారు. అందాల భామలు చేనేత వస్త్రాలను ధరించి ర్యాంప్ వాక్ నిర్వహించేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రపంచ నలుమూలల నుండి అందాల సుందరీమణులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లినీ సందర్శించడంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో దగ్గరుండి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన రాష్ట్రస్థాయి అధికారులతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారుల సైతం భాగస్వాములై సుందరీమణుల పర్యటన విజయవంతం చేసే పనులలో నిమగ్నమయ్యారు. స్టేట్ ఆర్ట్స్ గ్యాలరీ డైరెక్టర్ మిస్ వరల్డ్ ప్రోగ్రాం ఇన్చార్జ్ డాక్టర్ కే.లక్ష్మి సారథ్యంలో సుందరీమణుల పర్యటన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భద్రత ఏర్పాట్లు పరిశీలించడానికి గురువారం టూరిజం పార్కును స్పెషల్ బ్రాంచ్ డీసీపీ జి.నరసింహారెడ్డి, ఏఆర్ డిసిపి శ్యాంసుందర్, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, ఐటి ఏసిపి నరేందర్, ఎస్‌డబ్ల్యూ ఏసిపి శైలజ్, సిఐ రాములు, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి భద్రత విషయాలను సమీక్షిస్తున్నారు.

# అందరికి ఆప్తుడు.. మన ప్రభాకర్ అన్న

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గురువారం భారీ కేకును కట్ చేసి, పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతుగా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి, అందరికి అప్తుడు మన ప్రభాకర్ అన్న అని, ఎన్ఎస్‌యూఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన మహా నాయకుడని, కరీంనగర్ ఎంపిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడన్నారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్‌స్ప్రే దాడి చేసిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఎంపిలందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సోనియాగాంధీని, ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్‌ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. విద్యార్థి నేతగా అంచలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన మంత్రిగా వ్యవహరిస్తున్న గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేకు కట్ చేసి తినిపిస్తే, ఆయన తిరిగి తనకు తినిపిస్తూ ప్రేమగా రమేష్ అని అనడం చాలా సంతోషకరమన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, వినోద్‌రెడ్డి, మొలుగూరి సదయ్య, పూదరి రేణుక శివకుమార్, ముద్దమల్ల రవి, పంజాల అజయ్, యండి సజ్జు, వాసాల రామస్వామి, యాట్ల అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

**నకిరేకల్. ప్రభాతవార్త .మే 08**

గురువారం అయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు. భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు. జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు. భూ బారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు.భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు. గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజక వర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80!! డైట్ చార్జిలను పెంచామని, 200!! కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు .అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో ఒకటి భూ భారతి ,మరొకటి ఇందిరమ్మ ఇండ్లు అని,ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారన్నారు. అట్లడుగున ఉన్న పేదవారికి ఇల్లు ఇవ్వాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రెండవ విడత మొదటి విడత రానివారందరికీ ఇండ్లు వస్తాయని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి రెండు వందల ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారిని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిన తర్వాత జాబితా రూపొందించామని, ఆ జాబితాను ఇన్చార్జి మినిస్టర్ ఆమోదంతో లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పారు. ఇద్దరమ్మ ఇండ్లు అత్యంత పేదవాడికి ఇవ్వడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 167 మందికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో మొదటి విడత నిధులు జమ అయ్యాయని, రెండవ విడతన పిల్లర్ల వరకు వచ్చిన వారికి 2 లక్షల రూపాయలు వేయడం జరుగుతుందని, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు అపోహ పడవద్దు అని ,ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో చాలామంది గ్రామకంఠంలో ఇండ్లు నిర్మించుకొని ఏండ్ల తరబడి నివాసం ఉంటున్నామని దరఖాస్తులు వస్తున్నాయని,వారి సమస్య పరిష్కారానికి ఆ విధంగా వారు వాంగ్మూలం ఇస్తే న్యాయమైన వారికి అనుమతి ఇస్తామని, అలాగే యల్ వన్, ఎల్ టు లో పేర్లు రాలేదని సందేహాలు ఉన్నాయని, వాటన్నింటిని తీరు స్తామని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకరికల్ శాసనస భ్యు లు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా కేటాయించాలని, తహసిల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంజూరు చేయాలని, గతంలో ఎస్ఎల్ బిసీ కోసం తీసుకోన్న భూముల సమస్యను పరిష్క రించాలని, అలాగే ఇనుపాముల గ్రామంలో ఒకే వ్యక్తిపై 50 నుండి 100 ఎకరాలు లెక్కించడం జరిగిందని, దానిని సరిచేయాలని కోరారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు ఇండ్లు లేక జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ,పేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వా లని కోరారు. మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో 20 సూత్రాల పథకాన్ని తీసుకురావడం జరిగిందని ,సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు చేసిందని అన్నారు. డైరీ డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మహిళ కళ్లలో కారం కొట్టి బంగారం గొలుసు అపహరణ

నేరేడుచర్ల, మే 8 ప్రభాతవార్త
నేరేడుచర్ల పట్టణంలోని గ్రంథాలయం వీధిలో ఒక మహిళకళ్లలో కారం కొట్టి మెడలో నుంచి గుర్తు తెలియని మహిళ 2 తులాల బంగారు గొలుసును అపహరించుకుని పోయిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది.ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక పట్టణానికి చెందిన గుండా చంద్రకళ (62) తన ఇంట్లో ఉండగా గురువారం సాయంత్రం ఒ మహిళ వచ్చి తనకు తాగునీరు కావాలని అడిగింది. ఆమె వెంటనే తాగునీరు తెచ్చి ఇచ్చింది. మంచినీరు తాగుతూ బాటిల్ మూతను కావాలని కిందకు పడవేసింది. బాటిల్ మూత తీసేందుకు చంద్రకళ కిందకు వంగి



తీస్తుండగా గుర్తు తెలియని మహిళ వెంటనే కళ్లలో కారం కొట్టింది. వంగి ఉన్న సమయంలోనే ఆమె మెడ మీద నుంచి రెం డు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లింది. చంద్రకళ బయటకు వచ్చి పరిసర ప్రాంతాల వారికి సమాచారం ఇవ్వడం తో వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి చంద్రకళ ను వివరాలు అడుగగా ఈ వీధిలోనే తిరిగే ఒ మహిళ మీద అనుమానం ఉందని గుర్తించారు. మహిళ దొంగతనానికి పాల్పడినట్లు అనుమానించి సిబ్బందితో కలిసి ఆమెను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చంద్రకళ కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐతెలిపారు.

# నారా్కట్ పల్లిలో అత్తా కోడళ్ళు దీక్షలు



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 8
పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకొని కలిసి ఉంటామని నమ్మించి మోసగించిన బద్దుల మల్లేష్ (ఆర్టిసి మెకానిక్) యాదమ్మను ఇంటి నుండి గెంటి వేశాడని,కొడుకు బద్దుల మహేష్ ,తన భార్య బద్దుల దుర్గమల్లేశ్వరిని 3సంవత్సరాల పాపను గెంటి వేశారని అత్తా కోడళ్ళు యాదమ్మ,దుర్గ మల్లేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు నార్కట్ పల్లి మండలం కేంద్రంలోని బద్దుల మల్లేష్ ఇంటి ముందు నిరసన దీక్షలు చేశారు.వీరి న్యాయమైన డిమాండ్ కు ఐద్వా సంపూర్ణ మద్దతుగా నిలిచింది. మహిళలు ఏమిచేయలేరని తాము ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన తండ్రి కొడుకులు ఎలాంటి కారణం లేకుండానే మమ్మల్ని బజారున పడేశారని అత్తా కోడళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సరోజ, నాగమణి మాట్లాడుతూ వీరికి న్యాయం జరిగే వరకు ఐద్వా మహిళా సంఘం అండగా ఉంటుందని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా సరోజ తెలిపారు. పోలీసులు, పుర ప్రముఖులు, వీరి అఘాయిత్యాలకు అడ్డు కట్ట వెయాలని కోరారు. ఇంటికి తాళం వేసి పరారయ్యారని అయినప్పటికీ వీరి దీక్షలు కొనసాగుతున్నాయని అన్నారు. వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని అత్తా కొడళ్ళకు చిన్న పాపకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు సుక్క లక్ష్మమ్మ, బాలనర్సమ్మ లింగాల మల్లమ్మ,రేణుక,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 8
విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి మంచి విజయాలను సాధించి భవిష్యత్తులో బంగారు బాలు వేయడానికి సహకరించారు కొంత మంది ఉపాధ్యాయులు. నల్లగొండ పట్టణ కేంద్రంలో మైటి, అన్వీ, ఎంసిసి9 అకాడమీల నిర్వాహకులు పదవ తరగతి అనంతరం విద్యార్థులు పాలిటెక్నిక్, టిఎస్ఆర్జెసి ల పోటీ పరీక్షలకు హాజరయి మంచి కళాశాలలో సీటు సంపాదించుకునేందుకు గాను ఉత్తమ శిక్షణను గత 45రోజులుగా ఉచితంగా అందించారు.శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరీక్షల్లో విజయం సాధించడానికి వీలుగా ఎంతో మంచి శిక్షణను అందించినందుకు గాను అన్వీ ఫైండేషన్ చైర్మన్ ఈ.శ్రీకాంత్, ఎంసిసి9 మరియు మైత్రి అకాడమీ ఫౌండర్ పి.అశోక్, ఫిజికల్ సైన్స్ ఫ్యాకల్టీ శ్రీకాంత్లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు



డిండి, మే 8, ప్రభాతవార్త
మండలంలోని చెర్కుపల్లి గ్రామ శివార్లలో డబ్బు పందెం ఆడుతున్న కొంతమంది వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం మేరకు, సిబ్బందితో కలిసి ఆ స్థలంపై వెంటనే దాడి చేసి చధాను చరణ్, వెల్టూరు వెంకటేశ్వర్లు, రామాల వెంకటేష్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డిండి ఎస్సై రాజు తెలిపారు. వీరు డబ్బు పందెం ఆడుతున్నారని మరియు ఇద్దరు వ్యక్తులు రామస్వామి, బోయిని మల్లేష్ అనే వ్యక్తులను సంఘటన స్థలం నుండి తప్పించుకున్నారని, వారి వద్ద నుండి రూ.1020లు, 3 సెల్ ఫోన్లు, 2 బైక్లను స్వాధీనం చేసుకుని నమోదు చేసుకున్నామని యస్.ఐ. రాజు తెలిపారు.

# ట్రాక్టర్ పంక తగిలి తీవ్ర గాయాలు.

తుంగతుర్తి . మే 8. ప్రభాతవార్త
ట్రాక్టర్ పంక తగిలి తీవ్ర గాయాలైన సంఘటన కొత్తగూడెంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరా ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల విజయ తమ వరి ధాన్యాన్ని కొత్తగూడెం ఐకెపి కేంద్రంలో పోశారు. ధాన్యాన్ని తూర్పార పడితేనే కొనుగోలు చేస్తామని ఐకెపి నిర్వాహకులు మిల్లర్లు చెప్పుండడంతో ప్రతి రైతు తమ ధాన్యాన్ని తూర్పార పడుతున్నారు. ఈ క్రమంలో ఉప్పుల విజయ తమ ధాన్యాన్ని గురువారం తూర్పార పడుతుండగా చివరి నిమిషంలో ధాన్యం రాశిపైనుండి కిందకు దిగుతున్న క్రమంలో ట్రాక్టర్ పంక చేయికి తగిలింది దీంతో ఆమె చేయి కండరం పూర్తిగా కట్ అయింది. ఆమె చేయి నుండి రక్తం కారుతుండడంతో అది చూసిన ఆమె భర్త నవీన్ స్పృతప్పిపోయాడు. ఆమెను వెంటనే తుంగతుర్తి ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు .అక్కడి నుండి సూర్యాపేట ఆస్పత్రికి అక్కడి నుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు .అక్కడ డాక్టర్లు పరిశీలించి చేతి ఎముక కూడా విరిగిందని ఆపరేషన్ చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిప్పిన్నారు

# రంగస్థల నాటకాలకు విశేష ప్రతిస్పందన

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 8
సాంకేతికత ఎంత పెరిగినా నాటరంగానికి ప్రజల్లో ఇప్పటికీ ఎంతో అభిమానం ఉంది.అందుకు నిదర్శనమే నాటక ప్రదర్శనకు వచ్చిన విశేష స్పందన. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శారదావిజయ నాట్యమండలి సురభి థియేటర్లో కాంతామతి నాటక ప్రదర్శనను ఏర్పాటు చేయగా గ్రామ ప్రముఖులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనను ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా తిలకించారు.కార్యక్రమానికి మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.కళాకారుల అభినయాన్ని అభినందించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రజల నుండి వచ్చిన స్పందను ముగ్ధులైన సంస్థ నిర్వాహకులు ఇటువంటి ప్రదర్శనలను మళ్ళీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్తు వైర్లు తగిలి ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి దగ్ధం



రాజాపేట, మే 8 ప్రభాతవార్త
రాజాపేట మండలం బొందుగుల గ్రామ శివారులో గురువారం ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి విద్యుత్ వైర్లు తగిలి దగ్ధమైంది. బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామం నుండి తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం చెందిన రైతులు పశువుల కోసం గడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ పై తరలిస్తుండగా బొందుగుల సమీపంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి ఒకసారిగా మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో డ్రైవర్, పాడి రైతులు తప్పించుకోగా అందులో ఒకరికి చేయి కాలింది. గంటకు పైగా ఆదారి వెంట రాకపోకలు నిలిచిపోయాయి. డ్రైవర్ చాకచక్యంతో సమీపంలో కోతకు సిద్ధంగా ఉన్న మూడు ఎకరాల వరి పంటకు ఎలాంటి నష్టం జరగలేదు. విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతుండడంతో ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నాడు. ట్రాక్టర్ దగ్ధం కాకుండా గడ్డిమోపులను కింద పడేలా చర్యలు తీసుకున్నారు. బాధిత పాడి రైతులకు ఆర్థిక సాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.


# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీఐ



తుర్కపల్లి, మే 8 ప్రభాతవార్త
తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను సిఐ శంకర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట రూరల్ సిఐ గా బుధవారం బాధ్యతలు తీసుకున్న అనంతరం తుర్కపల్లి గురువారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్, పోలీసులు రవి నాయక్, శివ కుమార్ పాల్గొన్నారు

# విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట, మే 8 ప్రభాతవార్త
ఈనెల 15వ తేదీ నుండి 15 రోజులపాటు ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజాపేట రఘునాథపురం చల్లూరు ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రవేశం కొరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన వచ్చునని ఆయన చెప్పారు.



# ఫార్మర్ రిజిస్ట్రేషన్ను సద్వినియోగం చేసుకోవాలి

***కోదాడ, మే 8, ప్రభాతవార్త :***

కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల కోసం ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోదాడ మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అల్వాల పురం రైతు వేదికలో ఫార్మార్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఆధార్ తరహాలోనే రైతులకు పదకొండు అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు



కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, దానిని తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభం చేశారని , భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మార్ రిజిస్ట్రేషన్ కోసం వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర, మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి కార్డులు అందుతాయి అన్నారు. ఆ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్. రైతులు , తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ మండల కార్యదర్శిగా ఎర్రసాని

***అనంతగిరి మే 08 ప్రభాత వార్త:***



మండల భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఎర్రసాని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం నిర్వహించిన మండల మహాసభలో కార్యదర్శి ఎన్నిక జరిగినట్లు జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి తెలిపారు.మండల సిఐటియు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవి సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీకి సేవలందించారని అందుకు ప్రతిఫలంగా మండల కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యదర్శి ఎర్రసాని రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

## కొనుగోలు సెంటర్లో ధాన్యం కాటాలు పూర్తి చేయాలి

***మునగాల మే 8 ప్రభాతవార్త***



కొనుగోలు సెంటర్లో ధాన్యం కాంటాలు పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని విజయ రాఘవపురంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రైతులకు ఇబ్బంది లేకుండా కాంటలు వేసి లోడ్ చేసి పంపాలని అన్నారు. కాగా బరాఖతుగూడెం, గణపవరం లో ఉన్న కేంద్రాలను మూసివేశమని తెలిపారు.విజయ రాఘవరాపురం, మునగాల లో ఉన్న కేంద్రాలను త్వరగా పూర్తిచేసి మూసివేస్తామని తెలిపారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఏపీవో నగేష్, ఆర్ ఐ రామారావు, ఎఈవో భవానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగ శ్రీ భీమ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

***చిలుకూరు మే 8 ప్రభాతవార్త***



మ్తండలంలోని పోలేని గూడెం గ్రామంలో శ్రీ భీమలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురు వారం కన్నుల పండుగ జరిగింది గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి సమేత శ్రీ భీమ లింగేశ్వర స్వామి గణపతి. శిఖర. కీర్తి ధ్వజ స్థిర ప్రతిష్టాపన మహోత్సవం పూజారుల వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగిపోయాయి బంధువుల రాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. వేలాదిమంది భక్తులు దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు.

## శివపార్వతుల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

***చిలుకూరు మే 8 ప్రభాతవార్త***



శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు చిలుకూరు మండలంలోని పోలేని గూడెం గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామ చారి. మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్. నాయకులు తాళ్లూరి శ్రీనివాస్. బెల్లంకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ గాదగోనికి సన్మానం

***కట్టంగూర్ మే 8, ప్రభాతవార్త***



కట్టంగూరు మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప గురుస్వామి గాదగోని వెంకన్న గౌడ్ ను కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాద యాదగిరి మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో శ్రీ సాయి మణికంఠ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్ గాదగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరిల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే వేముల వీరేషానికి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోగుల చంద్రయ్యగౌడ్, గోషిక అంజన్ కుమార్, కోమటి దశరథ, కొంపెల్లి సైదులు గౌడ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మైసమ్మ పండుగ



***నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 8***

చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త కనుకు సహాని, ముదిరాజు సంఘం జిల్లా నాయకులు వెంకట్ నారాయణ దంపతులు నకరేకల్ సమీపంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో ,"మైసమ్మ పండుగ" భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరయి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మాజీ ఎంపీటీసీ రాధారపు విజయలక్ష్మి మరియు విశ్రాంత ఉపాధ్యాయులు, చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త రాధారపు బిక్షపతి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించారు.

అర్హులకు గృహాలు మంజూరు చేయాలి నడిగూడెం, మే 8, ప్రభాతవార్త: అర్హులకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎన్నిక చేయాలన్నారు. లలిదారుల ఎంపిక లో పార్టీలకతీతంగా పారదర్శకంగా ఎంపిక ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఎంతోమంది నిరుపేదలు అర్హులు సంవత్సరాల తరబడి గృహాల కోసము ఎదురుచూస్తున్నారు అన్నారు. వారి ఆశలను వమ్ము చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిజెపిని విమర్శించడం సరికాదు

***నడిగూడెం, మే 8, ప్రభాతవార్త:***

కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న జై భీమ్ జై సంహిదాన్ కార్యక్రమంలో బిజెపిని విమర్శించటం సరైనది కాదని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ 1925లో ఆవిర్భవించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పదవులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుభవించి అంబేద్కర్ను మాత్రం విస్మరించారని కాంగ్రెస్ను విమర్శించారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నిరాకరిస్తే భారతీయ జనతా పార్టీ భారతరత్న ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. అంబేద్కర్ జన్మించిన స్థలాన్ని చదువుకున్న ప్రదేశాన్ని ఉద్యానవనాలుగా యూనివర్సిటీలుగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసింది బిజెపి అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్ హాల్లో ఏర్పాటు చేసింది బీజేపీ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తాను ప్రధానమంత్రి అయ్యానని నరేంద్ర మోడీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించటం మానుకోవాలని వీరబాబు అన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం



***నడిగూడెం, మే 8, ప్రభాతవార్త:***

దేశానికి స్వాతంత్రం తీసుకవచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు.జై బాపు,జై బీమ్, జై సంవినాద్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోచాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని సమర్థిస్తూ అంబేద్కర్ ను ప్రపంచ మేధావుగా కీర్తిస్తుంటే బిజెపి మాత్రం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర పందుతుందని విమర్శించారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్,వేపూరి సుధీర్,నూకపంగు వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి సైదులు, నూకపంగు సతీష్, గోపాలదాసు గోవిందు,లంజపల్లి వీరబాబు,సోమగాని రవి, రామిని విజయ వర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు,కాంపాటి ఉపేందర్,మొలుగూరి నరసింహారావు,బడేటి నరేష్, కొల్లు వీరయ్య, నలమాద వీరబాబు,నెమ్మాది స్వామి,చేకూరి నాగరాజు, రామిరెడ్డి,గుజ్జా అంజి, శ్రీనివాసరెడ్డి,నెలమ్రి శ్యామ్,మారిశెట్టి నరసింహారావు, పాతకోట్ల నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, మండలం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

***కట్టంగూర్, మే 8, ప్రభాతవార్త***

మండలంలోని పరడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతరాజు నగేష్ జన్మదిన వేడుకల్లో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాజీ తరాల బలరామ్, మండల వైస్ మాజీ ఎంపీపీ కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగులు నరసింహగౌడ్, సీనియర్ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, మల్లారం మాజీ సర్పంచ్ మాజీ దాసరి సంజయ్, అంతటి శీను, రెడ్డిపల్లి మనోహర్, టౌన్ అధ్యక్షుడు చౌగోని జనార్ధన్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పర్మిషన్ లేని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### డీఈవో సత్యనారాయణకు వినతి

*భువనగిరి రూరల్ మే 08 ప్రభాతవార్త*

:జిల్లా పరిధిలోఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ లు చేపట్టిన ప్రైవేట్ విద్యాసంస్థలు శ్రీ చైతన్య ,నారాయణ, నాగర్జున, రాక్ వర్డ్, కాకతీయ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శి!!వ లావుడియా రాజు అన్నారు. గురువారం భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డ్డీ)సత్యనారాయణకి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జిల్లాలో ఎలాంటి పర్మిషన్ లేకుండా గత సంవత్సరం నుండి ఇప్పటివరకు విద్యాసంస్థల నడుపుతూ అడ్మిషన్ తీసుకుంటున్న భువనగిరి, వలిగొండ, మోత్కూర్, బీబీనగర్ మండలాల్లో శ్రీ చైతన్య, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి భువనగిరిలో కాకతీయ, బీబీనగర్లో రాక్ వర్డ్, చౌటుప్పల్లో నారాయణ, రామన్నపేటలో నాగార్జున ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు ప్రారంభించారని ఈ విద్యాసంస్థలకు ఎలాంటి పర్మిషన్ లు లేనప్పటికీ అడ్మిషన్ల నిమిత్తం బస్సులను తిప్పుతున్న విషయాన్ని గమనించాలని,విద్యార్థుల తల్లిదండ్రులు పర్మిషన్ లేని విద్యాసంస్థలను



గమనించి అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. ఈ విద్యాసంస్థల్లో సరైన విద్యాబోధన లేకుండా ఇంటర్,టెన్త్ ఫెయిల్ అయిన వాళ్లతో విద్యా బోధన చేస్తూన్నారని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థల్లో చదువుకుంటే విద్యార్థి జీవితం నాశనం అవుతుందని అన్నారు.ఇలాంటి ప్రవేట్ విద్యాసంస్థలకు జిల్లా అధికారులు పర్మిషన్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తుల చేసుకోవాలి

*భువనగిరి రూరల్ మే 08 ప్రభాతవార్త :*

పరిశ్రమల శాఖ లో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కోరారు.ఆర్ఎఎంపి(రైసింగ్ అండ్ఆక్సి లిరేటింగ్ అఫ్ ఎంఎస్ఎంఈపెర్ఫార్మన్స్) ప్రపంచబ్యాంక్ మద్దతుతో కూడిన ఒకేంద్ర ప్రభుత్వ పథకం, సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరిచేందుకు,వేగవంతం చేసేందుకు ఉద్దేశించబడిందని ఈ సదవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ పథకం ద్వారా, ఎంఎస్ఎంఈ లు మార్కెట్, ఫైనాన్స్,టెక్నాలజీ అప్ డేషన్ కు సహాయపడుతుందన్నారు.ఈ స్కీం మన రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రం లో సంస్థాభివృద్ధి కేంద్రం (ఈడీసీ)ను ఏర్పాటు చేసి అందులో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ పోస ్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల సంస్థ,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 66 కాగా ప్రతి జిల్లా కు 2 పోస్టులను కాంట్రాక్టు పద్ధతిభర్తీచేయడానికి ప్రకటన జారీ చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 10 చివరి తేదీ అని, విద్యార్హతల కు సంబంధించిన వివరాల కొరకువెబ్ సైట్ ను సంప్రదించాలని ప్రకటన ద్వారా కలెక్టర్ పేర్కొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన, వినతి

*భువనగిరి రూరల్ మే 08 ప్రభాతవార్త :*

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఇన్చార్జి కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో తీయడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలను పెట్టి వారు నిర్ణయించిన పేర్లనే ఫైనల్ చేయడం జరుగుతుందని అన్నారు. కమిటీల పై ఎంక్వయిరీ చేసి అర్హుల అందరికీ ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు బకాయి లేకుండా జీతాలు చెల్లించాలని, జీతాలతో పాటు సబ్బులు, గ్లౌజులు వస్తువులను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,



పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, చిన్న మహేష్, కాజా అజీముద్దీన్, దిడ్డికాడ భగత్, తుమ్మల పాండు, తాడూరు బిక్షపతి, తాడం రాజశేఖర్, వెల్దుర్తి రఘునందన్, జాంగిర్, బర్రె రమేష్, కాజం, అంజద్, రహీం, సురేష్, నాగరాజు, ఈరే కార్ నాగరాజు, సత్యనారాయణ, ప్రవీణ్, మనీష్, ఆకాష్, గణేష్, నరసింహారెడ్డి, మల్లేష్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందంజ

*భువనగిరి ,మే 8 ప్రభాతవార్త :*

ప్రపంచ రెడ్ క్రాస్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం భువనగిరి పట్టణంలోని స్థానిక జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీ డాంట్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారిని రక్షి ంచడంలో ముందు వరసలో ఉంటుందన్నారు. పకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో,యుద్ధాల సమయంలో ప్రజలకు రక్షణ కల్పిస్తూ వారికి సురక్షి త ప్రాంతాలలో తరలిస్తుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలల్లో సిపిఆర్,బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ క్యాంప్ ల ద్వారా సేవలు అందిస్తున్నదన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. భువనగిరి జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పౌరులకు ట్రాఫిక్ అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు .ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో అందరూ భాగస్వాములు అయి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరారు. అనంతరం భువనగిరి జిల్లా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్పి ఉపేందర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్.శేక్. హమీద్ పాష, జంపాల అంజయ్య,డివిజన్ కమిటీ సభ్యులు ఐలేని రాంరెడ్డి,టౌన్ కమిటీ సభ్యులు తాళ్లపల్లి చంద్రశేఖర్,సిహెచ్ చంద్రశేఖర్, కందుల శ్రీనివాస్,ఎండి సుజావుద్దీన్,బండారు రవి వర్ధన్,చింతపండు రాజు,జానీ మొయినుద్దీన్,నిడీగొండ నర్సింహా,పాలకుర్తి వేణుమాధవ్,నర్సింగ్ రావ్,ఆకుల రమేష్,బిజ్జలశ్రీనివాస్,సంతోష్,చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.






### నూతన వధూవరులను ఆశీర్వదించిన దైవ రవీందర్

*రామన్నపేట, మే8 ప్రభాతవార్త*



మండలం సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పున్నం వెంకటేష్ కుమార్తె వివాహా వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెం సిరిపురం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అప్పం రామేశ్వరం , మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ ్మనర్సు,యూత్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్, పున్నం అమరేందర్, దోర్నాల యాదగిరి, గుండు శాంతికుమార్తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలి రాష్ట్ర నాయకులు రవికుమార్

*భువనగిరి రూరల్ మే 08 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి విజయం సాధించే విధంగా గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర నాయకులు రవికుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘటన సంరచనా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు తూటుపల్లి రవికుమార్ హాజరై మాట్లాడుతూ జిల్లా కోర్ కమిటీ సభ్యులతో మండల సంఘటన కమిటీలు, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించి, బూత్ స్థాయి పటిష్టం చేసే విధంగా మండల కమిటీలు వేయాలని, రాబోవు స్థానిక ఎన్నికలలో బిజెపి విజయం సాధించే విధంగా గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయాలని సూచించారు ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, సంరచనా జిల్లా ఇంచార్జ్ మూగ జయశ్రీ మాట్లాడుతూ ప్రతీ మండల కమిటీలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడల శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా పదాధికారులు పట్నం శ్రీనివాస్,కాదురి అచ్చయ్య , కొప్పుల యాదిరెడ్డి,పన్నాల చంద్ర శేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, భువనగిరి మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, యాదగిరి గుట్ట మండల అధ్యక్షురాలు మహేశ్వరి, రాజపేట్ మండల అధ్యక్షులు మేకల రమేష్, వివిధ మండల అధ్యక్షులు, మండల ప్రభరీలు, వివిధ మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

# అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదానం

*రామన్నపేట మే 8 ప్రభాతవార్తామన్నపేట*

మండలం సిరిపురం గ్రామానికి చెందిన కట్ట బాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగాఆయన జ్ఞాపకార్థంగా అమ్మానాన్న అనాథాశ్రమం చౌటుప్పల్ లో కుమారుడు కోడలు కట్ట వెంకట నరసింహారెడ్డి మాలతికుమార్తె అల్లుడు అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి (సింగిల్ విండో వైస్ చైర్మన్ రామన్నపేట)భార్య కట్ట పుష్పమ్మ గురువారంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూతురు గుత్త శాంతమ్మ మనవడు గుత్తా శివమణి రెడ్డితదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

-క్యాంపు కార్యాలయంలో శిలాఫలకం తొలగించలేదు.. -నూతన ఆధునికరణ చేశాం
-అభివృద్ధి,సాగు త్రాగు నీరు పై ఎప్పటికప్పుడు సమీక్ష ఏర్పాటు
- రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే 600 కోట్ల అభివృధి
-కరోనా సమయంలో తన సొంత డబ్బుతో నిత్యవసర సరుకులు పంపిణీ
- అక్కసుతోనే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ఆరోపణలు



మునుగోడు మే 08 ప్రభాత వార్త

మునుగోడు అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదే ప్రసక్తి లేదని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని శిలాఫలకం తొలగించలేదని ఒక కోటి 50 లక్షల రూపాయలతో క్యాంపు కార్యాలయాన్ని నూతన ఆధునికరణ చేశామని అన్నారు.మునుగోడు ప్రజల సొంత ఆస్తి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పిన మాటలను గుర్తు చేశారు. గతంలో రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మునుగోడు నియోజకవర్గానికి 600 కోట్లతో అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని మరిచిపోయారని అన్నారు. కరోనా సమయంలో 8 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిపై అవాకులు చవాకులు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు నాలుక చీల్చుతారని అన్నారు. 15 లక్షల రూపాయలను ఖర్చు చేసి బ్రాహ్మణ వెల్లాంముల ప్రాజెక్టు నుండి మండలంలోని పులిపలుపుల గ్రామానికి సాగునీరు తెచ్చిన ఘనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ఒక్క రేషన్ కార్డును కూడా ఇప్పించలేదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మునుగోడు సభలో కెసిఆర్ శివన్న గూడెం ప్రాజెక్టు రిజర్వాయర్ పై కుర్చీ వేసుకుని సాగునీరు అందిస్తానని ప్రజలను మోసం చేసిందని అన్నారు. డిండి రిజర్వాయర్, చర్లగూడెం , కృష్ణ రాంపల్లి ప్రాజెక్టులకు 18 వేల కోట్ల రూపాయలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 500 చెరువులను ఉంటే అందులో 151 చెరువులను నూతన ఆధునీకరణ చేయడం జరుగుతుందని సాగు త్రాగునీరు తో మునుగోడు అభివృద్ధి చెందుతుందన్నారు. మునుగోడు మండల కేంద్రంలో ఎటు 34 ఫీట్ల రోడ్డు వెడల్పుతో పనులు జరుగుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు అవస్థలు పడుతున్నారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం హాస్యపదంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చివరి దశకి వచ్చిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పటికీ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం చేశామన్నారు.మునుగోడు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక మాజీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అక్కసు చెందుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, హైమద్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికూటి శేఖర్, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, నడిపెల్లి యాదగిరి, నకరకంటి యాదయ్య, మాద్గోని రాజేష్ గౌడ్, నాయకులు పందుల భాస్కర్, మందుల బీరప్ప, పోలగోని ప్రకాష్ గౌడ్, గోపగోని పావయ్య తదితరులు పాల్గొన్నారు.




## చెరువులో పడి వ్యక్తి ఆత్మహత్య

బీబీనగర్, మే 8 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన సుక్క వెంకటేష్ (50) గురువారం తెల్లవారుజామున బీబీనగర్ పెద్ద చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన సుక్క వెంకటేష్ బుధవారం భోజనం చేసి పడుకున్న తర్వాత తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఇంట్లో ఎవరు చెప్పకుండా పెద్ద చెరువులో పడి చనిపోయాడని, ఎలాంటి అనుమానం లేదని ఆరోగ్య స్థితి బాగాలేనందున, జీవితం పై విరక్తి చెంది చెరువులో పడి ఆత్మ హత్య చేసుకున్నాడని మృతుడి భార్య సుక్క లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఏపీ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న ధాన్యం పట్టివేత



చింతలపాలెం,మే 08 ,ప్రభాతవార్త:

ఏపీ నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం తరలిస్తుండగా మండలంలోని దొండపాడు చెక్ పోస్ట్ వద్ద లారీలు పట్టుబడ్డాయి. గురువారం కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం దొండపాడు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఏపి నుంచి రెండు లారీలలో ధాన్యం బస్తాలు గుర్తించి పట్టుకున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ధాన్యానికి ప్రభుత్వం మద్దతుతో పాటు అధిక ధరలు ఉండడంతో ఆంధ్రాలో పండించిన ధాన్యాన్ని తెలంగాణ లో అమ్ముకునేందుకు రెండు లారీలలో తరలిస్తున్న 600 బస్తాలను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాన్యం గుంటూరు జిల్లా కామెరపూడి నుంచి మిర్యాలగూడెం కు, అలాగే మరో లారీ పల్నాడు జిల్లా దమ్మలపాడు నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రెండు లారీలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలి

కొండమల్లేపల్లి,8మే,ప్రభాతవార్త:

వాహన వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టయోటా మోటార్ షోరూం ను ప్రారంభించారు. కొండమల్లేపల్లి పట్టణం మహా నగరాలకు ధీటుగా అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమని, మహానగరాల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇంచు మించుగా కొండమల్లేపల్లి పట్టణంలో లభించడం చాలా గొప్ప విషయ మన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో టయోటా మోటార్ కార్ షోరూం ను



ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.వినియోగదారులకు సరసమైన ధరలకు కార్లు అందజేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ఖాన్,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,కొర్ర రాంసింగ్,గంధం సురేష్,సేల్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పాములపర్తి ప్రశాంత్,టికెయం ఫీల్డ్ సేల్స్ మేనేజర్ అవతార్‌సింగ్,విష్ణుకాంత్, షోరూం మేనేజర్ బాలకృష్ణారెడ్డి, నందు, ఇంతియాజ్, కొండల్,కోట్ల జగదీష్‌పటేల్,కబీర్, నల్లగాసు విజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పైకప్పు పెచ్చు కూలి ఆరుగురికి గాయాలు



బీబీనగర్, మే 8 ప్రభాతవార్త :

ఇంటి పైకప్పు పెచ్చు కూలి ఆరుగురు గాయపడ్డారు. ఈ ఘటన మండలం అన్నంపట్ల గ్రామంలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు, మాజీ సర్పంచ్ బొక్క వసుమతి జయపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పరె బొందమ్మ అనే మహిళ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. తన భర్త, కూతురు, ముగ్గురు మనుమరాళ్లతో కలిసి మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నిద్రించింది.ఆ సమయంలో ఇంటి పైకప్పు కూలి ఒక్కసారిగా వారిపై పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం వీరిని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఇళ్లు నాని ఉండడం వల్ల పైకప్పు కూలిందని ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపించుకున్నారు. బొందమ్మ నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా దివీస్ నిరంతర కృషి

చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలోని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా దివీస్ యాజమాన్యం విరివిగా సిఎస్ఆర్ నిధులను కేటాయించి అభివృద్ధికి పునాదులు వేస్తుందని పలువురు గ్రామాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం, జైకేసారం గ్రామాల్లో దివీస్ ల్యాబోరేటరీస్ సిఎస్ఆర్ నిధులు సుమారు రూ.7.45 కోట్లతో చేపట్టిన సిసి రోడ్డు పనులను గురువారం పనులను దివీస్ సీనియర్ ఆఫీసర్ శివప్రసాద్ ప్రారంభించారు.



అంకిరెడ్డిగూడెం స్టేజి నుంచి కోతులాపురం వరకు 2.5 కిలో మీటర్ల వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులను ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.పాండు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచులు సుమిత్ర, మాజీ వ సర్పంచ బుచ్చిరెడ్డి, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా జైకేసారం గ్రామంలో పిల్లాయిపల్లి కాలువ నుంచి గ్రామానికి కాలువ నిర్మాణ పనులను శివప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మాజీ సర్పంచ కె.సైదులు, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, ఆర్.కృష్ణయ్య, లింగయ్య, లింగస్వామి, గ్రామ పెద్దలు, దివీస్ అధికారులు బి.గోపి, శివ, సత్యనారాయణ, సాయికృష్ణ తదితరులున్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల హర్షం

సంస్థాన్‌నారాయణపురం, మే 8 ప్రభాతవార్త

పాకిస్థాన్‌లోని ఉగ్ర తావరాలపై జరిపిన వైమానిక దాడులు విజయవంతం కావడం హర్షనీయమని బిసి సంక్షేమ సంఘం మండల ధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న దేశంలో ఉగ్రవాదులు ఒక్క సారిగా హిందువులను పహల్గాంలో దాడులు చేసి హతమార్చడంకు ప్రతీకారంగా భారత సైన్యం ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి శత్రు దేశాలకు హెచ్చరికలు పంపారన్నారు. ప్రతి భారతీయుడు రాజకీయాలకు అతీతంగా భారత సైన్యానికి అండగా ఉండాలన్నారు.



# నకిరేకల్‌లో ఆపరేషన్ సింధూరకు మద్దతుగా ర్యాలీ

*నకిరేకల్. ప్రభాతవార్త .మే 08*




గురువారం నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు మతం ముసుగులో ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచిన పాకిస్తాన్ ఉగ్రమూకలకు భారత సైన్యం సరైన రీతిలో ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన జవాబు చెప్పిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత సైన్యానికి మద్దతుగా నకరికల్ లో ర్యాలీ నిర్వహించడం సంతోషమని అన్నారు. పహల్గాం దాడి అమానుషమని, మతాన్ని అడ్డం పెట్టుకుని ఉగ్రవాదులు మన ఆడబిడ్డల సింధూరాన్ని తుడిచివేశారని, అలాంటి పాకిస్తాన్ మూకలకు గత వారం రోజుల్లో ఆలోచించి ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడులు జరిపి కాశ్మీర్ దాడిలో పాల్గొన్న ఉగ్రమూకలందరికి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పక్షాన భారత సైన్యానికి మద్దతుగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. అన్ని సెక్టర్ల సైన్యానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని ,రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రకాల సహాయ సహకారాలను సైన్యానికి అందిస్తుందని,అలాగే కేంద్రానికి ఈ విషయంలో తోడుగా నిలుస్తుందని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

*చిట్యాల, మే 8, ప్రభాతవార్త*

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ చిట్యాల మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా చేబడుతిన్నట్లు మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని సూచించారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబరు ఆధార్ కార్డుకు జత చేసిన మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు వస్తాయని తెలిపారు. ఈ వివరాలతో వ్యవసాయ విస్తీర్ణాధికారీ రైతు విశిష్ట సంఖ్య అందచేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుందనీ, రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందలని తెలిపారు.

## మానవత్వం చాటిన దైద రవీందర్

*చిట్యాల రూరల్, మే 08, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మానవత్వం చాటుకున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన నాగేశ్వరరావు, రామకృష్ణలు పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ కు వెళ్తున్నారు. ఈ క్రమంలో చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయరహదారిపై గురువారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు కిందపడి పోయారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న దైద రవీందర్ కారు ఆపి గాయపడిన వారి వద్దకు వెళ్లి పరిశీలించారు. బాధితులకు ధైర్యం చెప్పి, అంబులెన్స్ ను రప్పించి నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రోడ్డుపై ప్రమాదం జరిగితే మనకెందుకులే అని పట్టించుకోకుండా వెళ్తున్న నేటి కాలంలో రవీందర్ తక్షణమే స్పందించి, తగు చర్యలు చేపట్టి మానవత్వం చాటిన ఆయనను అక్కడి ప్రజలు, ప్రయాణికులు మెచ్చుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి



*కట్టంగూర్, మే 8, ప్రభాతవార్త*

మ్మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చేగోని జనార్దన్ గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్, ఐతగోని యల్లయ్యగౌడ్ ల లిఖితాగౌడ్ ల వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, అంతటి శ్రీనివాస్, నోముల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్, పోగుల నరసింహ, పోతురాజు నగేష్, కళ్ళెం నాగేశ్వరరావు, పోగుల అంజయ్య , అంతటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల



*చిట్యాల, మే 7, ప్రభాతవార్త*

పట్టణంలోని భువనగిరి రోడ్డులో గల శ్రీ బాల నరసింహ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం కరపత్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు, బాల నరసింహ గుడి చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, బొబ్బిలి రామిరెడ్డి, పాల శివకుమార్, పోకల యేసు రత్నం, కొసనం అశోక్, దేశపాక రాజేష్, చిత్రగంటి శ్రీను, రుద్రారపు లింగస్వామి, ఆలయ డైరెక్టర్లు నల్ల మహేందర్ రెడ్డి, బూడిద లింగస్వామి, బెలిదే నర్మద సత్యనారాయణ, ఆమనగంటి నరేష్, గజ్జల భాస్కర్ పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 8*

మండలంలోని నెమ్మాని గ్రామంలో గ్రామ దేవత అయిన మారమ్మ పండుగను గ్రామ ప్రజలంతా కలిసి మెలిసి అంగరంగ వైబవంగా నిర్వహించుకున్నారు.గ్రామోత్సవాలు ప్రజల ఐక్యతకు నిదర్శనాలని పార్లమెంటు సభ్యులు చామల కరణ్ కుమార్ రెడ్డి, శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.గురువారం నెమ్మాని గ్రామంలో, మాజి జడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి బ్రదర్స్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన మారెమ్మ పండుగ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజల క్షేమాన్ని కోరుకున్నారు.పూజా కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులకు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డిసిజిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సాగర్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి ,ఉపేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,గుమ్మల మోహన్ రెడ్డి,బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి



*చిట్యాల రూరల్, మే 08, ప్రభాతవార్త :*

ప్రభుత్వం గ్రామాల్లో విద్యార్థుల కోసం చేపడుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరంలో నిర్వహిస్తున్న కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, నృత్య రీతులు, వివిధ క్రీడా పోటీలను ఆయన గురువారం సందర్శించారు. క్యాంపులో ఏం నేర్చుకుంటున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం ఇంచార్జ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా



*చిట్యాల రూరల్, మే 08, ప్రభాతవార్త*

:నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి ఆసరగా నిలిచేది సీఎం సహాయనిధి అని చిట్యాల ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు యాదయ్య, శిరస్సు అండాలు, మురాల రజిత అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా సీఎం సహాయనిధి నుండి ఓర్సు యాదయ్య రూ. 36వేలు, శిరస్సు అండాలు రూ. 60వేలు, మురాల రజిత రూ.38వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఆయన లబ్ధిదారులకు గురువారం అందజేసి మాట్లాడారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంతా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ ఏర్పుల నరసింహ, గుండెబోయిన వీరమల్లు, గుత్త రవీందర్ రెడ్డి, ఈరటి మల్లయ్య, గుండెపూరి లింగస్వామి, ఏర్పుల కురు యాదయ్య, ఏర్పుల ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 14 నుండి ఎంజీయూ డిగ్రీ పరీక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 8*

ఎంజీయూ పరిధిలోని అన్ని కళాశాలల్లో డిగ్రీ పరీక్షలు మే 14 నుండి నిర్వహించనున్నట్లు సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.గతంలో వాయిదా వేసిన పరీక్షల నూతన టైం టేబుల్ ను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవితో కలిసి నేడు విడుదల చేశారు.పూర్తి వివరాలనుయూనివర్సిటీవెబ్సైట్లోపొందుపరిచినట్లు తెలిపారు.



# యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

*పెద్ద అడిశర్లపల్లి,08 మే ప్రభాత వార్త:*

యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన వృత్తిని ఎంచుకొని స్వయం ఉపాధితో ఎదగాలని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు, గురువారం నాడు మండలంలోని వద్ది పట్ల గ్రామపంచాయతీకి చెందిన యువ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండెబోయిన నాగేష్ తన సొంత వ్యవసాయ పొలంలో సొంత నిధులతో చేప పిల్లల పెంపకం ఎక్వైరమను ఏర్పాటు చేసుకున్నాడు, ఈ కార్యక్రమం ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథులుగా సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడియ నాయక్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను ఎక్వేరియంలో వదిలి ప్రారంభించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి తో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు అన్నారు, కార్యక్రమంలో గణపురం శంకర్, బొల్లి గొర్ల కొండలు, ధర్మాపురం మల్లేష్, పోతెం గోవర్ధన్, రమేష్ నాయక్, నారాయణదాసు శీను,



కట్టెబోయిన ఎల్లేష్, పోతాం శంకర్, పోతెం చంటి, ప్రశాంత్, నగేష్, పేర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల ఆశయ సాధన సమితి ఆర్థిక సాయం అందజేత

*మే 8 ప్రభాత వార్త తిప్పర్తి*



నల్గొండ నియోజకవర్గంలో మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చనిపోయిన వారికి 5000 ఆర్థిక సాయంతో పాటు 100 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మన సంఘ ప్రక్షాన రాష్ట్ర అధ్యక్షులు జయరాజు అన్నారు అన్నారు గురువారంతిప్పర్తి మండలంలోని రాయిని గూడెం గ్రామం వాస్తవ్యులు శ్రీ మైనం ఎల్లయ్య గారు పరమపదించడం జరిగినదని మన యొక్క సంఘ సభ్యుడు శ్రీ మైనం ఉషయ్య మరియు కందుల లక్ష్మయ్య గార్ల సమాచ్చార మేరకు మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం మరియు మాదిగ సంఘాల జేఏసీ పక్షాన వారి యొక్క స్వస్థలమునకు వెళ్లి మైనం యల్లయ్య గారి పార్థివ దేహానికి పూలమాల చేసి వారికి నివాళులర్పించడం జరిగినది. మరియు వారి యొక్క కుటుంబానికి సంఘ పక్షాన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి వారి యొక్క ఆత్మ శాంతికు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగినది, మరియు మన సంఘ పక్షాన వారి అంత్యక్రియల నిమిత్తం రూ 5000 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. మన సంఘ పక్షా రాష్ట్ర కన్వీనర్ పెరిక కరన్ జయరాజ్ గౌరవాధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్ కత్తుల జగన్ కుమార్, అధ్యక్షులు, కందుల లక్ష్మ ప్రధాన కార్యదర్శి కొప్పోలు అశోక్.. మైనంఉషయ్య,మైనం నాగయ్య, పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాద్, ఉపాధ్యక్షులు రెడపాక విజయ్, ప్రధాన కార్యదర్శి కత్తుల సందీప్ సన్నీ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు

# బుద్ధ వనంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు

## . డి ఎం. అండ్ ఎచ్ ఓ పుట్ట శ్రీనివాస్

*నాగార్జున సాగర్, ప్రభాతవార్త మే, 8:*

ఈనెల 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శిస్తున్నందున బుద్ధ వనములో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు ఆయన మెడికల్ క్యాంపు ఏర్పాటుకై బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ ను సందర్శిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటుకై మిస్ వరల్డ్ కాంపిటేటర్స్ సందర్శించే విజయ విహార్ అతిథిగృహం, బుద్ధవనాన్ని పరిశీలించమన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు ఎక్కువ సమయం కేటాయించే బుద్ధ వనం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. దీనితోపాటు స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులతో, ఆధునిక మెడికల్



ఎక్యుప్మెంట్స్తో, వివిధ గ్రూపులకు చెందిన బ్లడ్ ప్యాకెట్లను అందుబాటులో ఉండే విధంగా ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారన్నారు. వీరితోపాటు డిప్యూటీ డి ఎం ఎం హెచ్ ఓ కేశ రవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి, పెద్దవూర మండల వైద్యాధికారి నగేష్,, విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధవనం ఈవో రవిచంద్ర తదితరులు ఉన్నారు.

## ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలి సిఐ శీను నాయక్ సాగర్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 8*

పట్టణంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలని సాగర్ సిఐ శీను నాయక్ కోరారు గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మతాల చెందిన పెద్దలతో సామరస్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాకిస్తాన్ కి భారతదేశానికి మధ్య జరుగుతున్న ఘర్షణలు నేపథ్యంలో ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండాలని ఎటువంటి బూటకపు ప్రచారాలను నమ్మకూడదని ఎవరైనా మతాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలలో పోస్టింగ్స్ పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఇంకా ఎవరైనా నిరసనలు ధర్నాలు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు ప్రస్తుతం దేశంలోని ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండి మన భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయిందో అన్నారు ఈ కార్యక్రమంలో సాగర్ ఎస్సై సంపత్ తదితరులు ఉన్నారు

## దైవచింతన అలవర్చుకోవాలి బద్దం సుధీర్

*మే 8 ప్రభాతవార్త తిప్పర్తి*

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని చిన్నాయగూడెంలో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చింతకుంట్ల రవి నివాసంలో బాపనఎల్లమ్మ మరియు పరుశురాములు పండుగలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ ఒక జీవన విధానానికి కట్టుబడి ఉన్నప్పుడు సుఖ జీవనానికి పునాది ఏర్పడుతుందని అన్నారు అంతేకాదు చుట్టుపక్కల వారు గ్రామం సుభక్షంగా ఉంటుందని సోమరితనానికి స్థానం ఉండదని కష్టపడి పని చేయాలని సంకల్పం ఏర్పడుతుందని అందుకనే ప్రతి ఒక్కరు దైవచింతనతో కలిగి ఉండి తన తన పనులను ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ పల్లె ఎల్లయ్య. చింతకుంట్ల పెద్ద మధు. బత్తిని సోమరాజు. చంద్రం. నాయి బ్రాహ్మణ అధ్యక్షులు చింతకుంట నాగరాజు మధు. శ్రీను. సాగర్. అషేనా. జంపాల సైదులు. నాగరాజు. కోటేష్.



## విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*దేవరకొండ, మే 08, ప్రభాతవార్త:*



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో దేవరకొండ పట్టణానికి చెందిన సయ్యద్ అమ్జాద్ అలీ కుమారుడు అష్రాఫ్ 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించడంతో గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పట్టణంలో ఉన్న తమ నివాసంలో సన్మానించారు. పేద కుటుంబంలో జన్మించి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని తెలిపారు. ఉన్నత చదువులో రాణించాలని ఆకాంక్షి ంచారు. పేద విద్యార్థులకు అండగా ఉంటానని రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. రమావత్ రమేష్, ఖాదర్ బాబా, మకాం చంద్రమోళి, పొట్ట మధు, ఎస్ కె.జమీర్ బాబా, గండూరి లక్ష్మణ్, బాబా తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదులపై భారత్ దాడిహర్షం వ్యక్తం చేసిన ఎర్ర బిక్షపతి

*దేవరకొండ, మే 08, ప్రభాతవార్త:*



పాకిస్తాన్ లోని మిలిటరీ వ్యవస్థకు భంగం కలిగించ కుండా, అక్కడి ప్రజలకు ఏ హాని చేయకుండా కేవలం ఉగ్రవ ాదులపై భారత్ దాడి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని బిజెపి ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడికి భారత్ ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేయాలని కోరారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో భారత్ అర్థరాత్రి జరిపిన దాడులలో ఉగ్రవాద సంస్థలు ధ్వంసం అయ్యాయని ,ఉగ్రవాదులు కూడా హతం కావడం పట్ల భారత్ ప్రతీకారం తీర్చుకున్నట్లు అయిందని పేర్కొన్నారు. ఈ దాడులకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ రాత్రి మొత్తం నిద్రించకుండా పర్యవేక్షి ంచడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రధాని నేతృత్వంలో దేశ ప్రజలందరం కలిసి దీటైన జవాబు ఇచ్చామన్నారు. ప్రధానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలని బిక్షపతి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మ్మవారి పల్లకి సేవ ఊరేగింపు





*రాజాపేట మే 8 ప్రభాతవార్త*

ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమం రాజపేట, రఘునాథపురం గ్రామాలలో బుధవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా చేపట్టారు. రఘునాథపురం గ్రామంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 15 కుటుంబాలకు చెందిన గ్రామంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మంగళహారతి తో అమ్మవారిని ప్రత్యేక పాటలతో కొలిచారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి నైవేద్యాన్ని తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. గ్రామానికి ప్రజలకు సుఖ సంతోషాలు ఇవ్వాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు సామూహిక కుంకుమార్చన, అమ్మవారి సహస్ర నామస్మరణతో పూజలు నిర్వహించారు. మొదటగా గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళ హారతులతో అమ్మవారిని కొలిచారు. పల్లకిలో అమ్మవారిని అదృష్టంపజేసి గ్రామంలోని పలు ప్రధానవీధుల గుండా మంగళ హారతులు భక్తి పాటలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారిని మంగళహారతులతో స్వాగతించి పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ, సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల ప్రజల క్షేమం అభివృద్ధిని, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఎల్లప్పుడు కలిగించాలంటూ అమ్మవారిని ఈ సందర్భంగా వేడుకున్నారు. శ్రీ చక్రం అలంకారంలో అమ్మవారిని ఏర్పాటుచేసి పూలమాలలు, ప్రత్యేక దీపాలతో పూజించారు. ఈ కార్యక్రమంలో రాజపేటలోని ఆర్యవైశ్య మహిళలు, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాజాపేట రఘునాథపురం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలు మంగళ హారతులతో పూజిస్తూ రాజపేట లో అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు రాజాపేట మే 8 ప్రభాతవా ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమం రాజపేట, రఘునాథపురం గ్రామాలలో బుధవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా చేపట్టారు. రఘునాథపురం గ్రామంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 15 కుటుంబాలకు చెందిన గ్రామంలోని ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మంగళహారతి తో అమ్మవారిని ప్రత్యేక పాటలతో కొలిచారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి నైవేద్యాన్ని తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. గ్రామానికి ప్రజలకు సుఖ సంతోషాలు ఇవ్వాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు సామూహిక కుంకుమార్చన, అమ్మవారి సహస్ర నామస్మరణతో పూజలు నిర్వహించారు. మొదటగా గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళ హారతులతో అమ్మవారిని కొలిచారు. పల్లకిలో అమ్మవారిని అదృష్టంపజేసి గ్రామంలోని పలు ప్రధానవీధుల గుండా మంగళ హారతులు భక్తి పాటలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారిని మంగళహారతులతో స్వాగతించి పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ, సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల ప్రజల క్షేమం అభివృద్ధిని, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఎల్లప్పుడు కలిగించాలంటూ అమ్మవారిని ఈ సందర్భంగా వేడుకున్నారు. శ్రీ చక్రం అలంకారంలో అమ్మవారిని ఏర్పాటుచేసి పూలమాలలు, ప్రత్యేక దీపాలతో పూజించారు. ఈ కార్యక్రమంలో రాజపేటలోని ఆర్యవైశ్య మహిళలు, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

-క్యాంపు కార్యాలయంలోని శిలాఫలకం తొలగించడం నిరంకుశతత్వం
-ఇండ్లను తొలగించి రోడ్డు పనులు ఆపారు
-పథకాలు అందించకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు.
-పోలీసులను ప్రభుత్వ ఏజెంట్లలా వాడుతున్నారు
-ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా టిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు
-మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు



*మునుగోడు మే 08 ప్రభాత వార్త*

"మా హయంలో జరిగిన అభివృద్ధి పనుల గుర్తుగా ఏర్పాటుచేసిన శిలాఫలకాలను తొలగించడం రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు కేవలం పేరుకు మాత్రమేనని ప్రజలకు ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అందించకుండా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మునుగోడులో రోడ్డు విస్తరణ పేరుతో ఇరువైపులా ఇళ్లను కూల్చివేసి పనులను నిలిపివేయడం అభివృద్ధి కాదని ప్రజల జీవితాల మీద గిమ్మత్తు చేయడమే అన్నారు. పోలీసుల ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేయాలని ప్రభుత్వ ఏజెంట్ల కాకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లేనని అన్నారు. ఇది ఒక నిరంకుశ పాలన నిర్దర్శమని ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు ఉండడం సహజమేనని వాటిని అణిచివేయడం ప్రజా హక్కుల ఉల్లంఘనేని అన్నారు. పోలీసులు అధికార పార్టీకి కాకుండా ప్రజలకు విధేయులుగా పని చేయాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి అధికారాన్ని కమిషన్ల కోసమే ఉపయోగిస్తున్నారని అభివృద్ధి కోసం కాదని తమ స్వప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి వస్తదనుకొని నియోజకవర్గంపై శ్రద్ధ పెట్టడం లేదన్నారు. కనీస నిబద్ధత లేకుండా వ్యవహరించడం బాధాకరమని రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయడం లేదని ప్రభుత్వం పట్టించుకోకుండా కళ్ళు మూసుకుని కూర్చుందని ఎద్దేవా చేశారు. రైతులను నిరక్ష ్యల్లి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, నాయకులు పోలగోని సైదులు, మారగోని అంజయ గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి సురేష్, ఈద శరత్ బాబు, పూల వెంకటేశం, ఏడుకొండ శ్రీనివాసు, దోటీ కరుణాకర్, బోయ లింగస్వామి, జంగిలి సాంబయ్య, బోయపర్తి సురేందర్, పందుల రాజేష్, వరంగంటి శంకర్, పందుల సురేష్, సింగం సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 8*

మండలంలోని కొంపాకగూడెం గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం స్థానిక నాయకులు పంపిణీ చేశారు. కన్నెబోయిన పార్వతమ్మ , ఆగు పార్వతమ్మ , దాసరి గోపాల్ ,మారం నర్సిరెడ్డిలకు మంజూరైన చెక్కులను కొండపాక గూడెం మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ , గ్రామ శాఖ అధ్యక్షులు జీడిమల్ల చలపతి రెడ్డి,మామిడి సుధాకర్ రెడ్డి, దాసరి శివరాజు , మాడుగుల యాదగిరిరావు , తిరుగుడు మహాలింగం , సామా అంజిరెడ్డి, మేక నర్సిరెడ్డి , మేక రమేష్ రెడ్డి, జేరిపోతుల వీరేశం ,వల్కి శంకర్ తదితరులు పాల్గొని చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి



పేరవారికి పెన్నిధి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవు

*గరిడేపల్లి, మే 8, ప్రభాతవార్త*



:మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామని గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. మహేంద్ర లకు వాహనాలు ఇస్తే ఇకనుంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కారు డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని కోరారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తికి హెల్మెట్ ఉంటే స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపే వారు ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రమాదాల నుంచి బయటపడడమే కాకుండా తమ ప్రాణాలను రక్షి ంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో వాహన యజమానులు తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

*గరిడేపల్లి, మే 8, ప్రభాతవార్త :*



గ్రామాల్లో గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేయాలని గరిడేపల్లి మండల బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు జోగు అరవింద రెడ్డి కోరారు. గరిడేపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను పారిశుద్ధ్య కార్మికులను పరిగణలోకి తీసుకొని మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రధానంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగు భూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు, అనాధలు, ఒంటరి మహిళలు, ట్రాన్స్ జెండర్ లకు మొదట ప్రాధాన్యత అని ప్రభుత్వం చెప్పినప్పటికీ అమలకు నోచుకోవటం లేదన్నారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు ఉదయం లేచిన దగ్గర నుంచి గ్రామంలోని వీధులన్నీ శుభ్రం చేసి ఇంటికి వెళ్లిన వారికి సరైన ఇల్లు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇల్లు కట్టుకునే స్తోమత లేని పారిశుద్ధ్య కార్మికులకు ఇండ్ల కేటాయింపు పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు, ఒంటరి మహిళలకు, ట్రాన్స్ జెండర్ లకు మొదట ప్రాధాన్యత అని ప్రకటించి ప్రభుత్వం వాటిని ఎక్కడ అమలు చేసిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు ముందు చేసిన ప్రకటనలను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 8*

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో వేసవి తాపానికి ఇబ్బందులు పడుతున్నారని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందుటకు మా యొక్క సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశామని అన్నారు.మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ఉపాధి హామీ కూలీలు చాలా సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో దైద నాగరాజు, పోలే రాజు, గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ అండాలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచన మేరకు వ్యవసాయ సాగు లాభదాయం

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను పాటించి వ్యవసాయ సాగు చేయడంతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చిన్నకొండూరు రైతు వేధికలో గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా॥సుజాత, డా॥వాణిశ్రీలు వ్యవసాయ సాగులో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలు, విత్తనాల ఎంపిక, సేంద్రీయ ఎరువుల వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఎఎంసి చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ రైతులు పంటలను సాగు చేసుకునే ముందు ఇలాంటి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసారంను పెంచుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవరెడ్డి, ఎఈఓలు, రైతులు బక్క శ్రీనాథ్, తదితరులున్నారు.

## అవార్డు గ్రహితకు ఘన సత్కారం

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణానికి చెందిన జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు తిరందాసు ధనుంజయ్య ఇటీవల దాదా సాహెబ్ ఆర్కే మెమోరియల్ అవార్డు గ్రహిత స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక సీతారామచంద్ర స్వామి దేవస్థాన చైర్మన్ బొబ్బిళ్ల మురళి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, ధర్మకర్త గుర్రం వెంకటేశంలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత ధనుంజయ్య మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత కాలంలో బడుగు, బలహీన వర్గాలకు, ఈ ప్రాంత ౹జలకు అందించిన సేవలు, తెలంగాణ తొలి ఉద్యమానికి జీవ పోసిన ఆయన జీవితానికి సంబంధించిన డాక్యూమెంటరీ చిత్రం నిర్మించామన్నారు. ఇందుకు గాను ఈ అవార్డు తనకు వచ్చిందన్నారు.

# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

### . జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు

## వీర్లపాలెం రామాలయం ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలుమహా అన్నదాన కార్యక్రమం



*మిర్యాలగూడ.మే 8 ప్రభాతవార్త*

దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలు గురువారం విజయవంతంగా ముగిశాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల మూడు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో చివరి రోజున మహా పూర్ణాహుతి, ఆలయ రాజ గోపురముల మహా కుంభ సంప్రోక్షణ, సత్తా వర్ణ ప్రదక్షణ మంగళ శాసనాల కార్యక్రమాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు అలహరి శేషాచార్యులు, రాఘవాచార్యులు, పవన్ కుమారాచార్యులు, రఘునాథచార్యులు, మాజీ సర్పంచులు చల్లా అంజిరెడ్డి, ఆంగోతు పర్శ్య నాయక్, నేనావత్ కోట నాయక్, సింగిల్ విండో చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాగ నాయక్,పాతులోతు బాలు నాయక్, మల్ రెడ్డి కోటిరెడ్డి, రమావత్ శ్రీను నాయక్, లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్, మామిడి మల్లయ్య యాదవ్,గడ్డం నాగరాజు యాదవ్,కేశబోయిన నాగరాజు, కొమ్ము మహేష్, నన్నెబోయిన బాలయ్య, యాతం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండా వానల దోబూ చులాట ఎండకి ఉక్కిరి బిక్కిరి వర్షం చినుకులతో హాయి

*మిర్యాలగూడ. మే 8*

వాతావరణ : ఎండా వానల దోబూ చులాటతో....గురువారం మిర్యాలగూడ ప్రజలు ఎండకి ఉక్కిరి బిక్కిరై.... వర్షం చినుకులతో చల్లదనం అనుభూతి ని పొందారు. వేసవి ఎండలకు యుద్ధ వాతావరణం తోడై గంభీర వాతావరణం నెలకొన్న పరిస్థితి లో గురువారం ఉదయం చిరు జల్లులతో ప్రారంభం అయింది. 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొట్టి ఉక్కపోత ఉక్కిరి బిక్కిరి చేసింది. రాత్రి 7గంటలకు మళ్ళీ చిరు జల్లులు కురవగా ప్రశాంత వాతావరణం ఏర్పడి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

## టి.జి.ఆర్.జే.సి. హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోండి

*మే 08, ప్రభాత వార్త:*

మే10న నిర్వహించు టి.జి.ఆర్.జే.సి. సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలంగాణ గురుకుల కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ బి. రమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి గ్రూపులలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష టిజిఆర్.జే.సి. సెట్ జరుగుతుందని, ఈ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ నుండి అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8008118813 నందు సంప్రదించాలని జిల్లా కో ఆర్డినేటర్ రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు

*క్రైమ్ ఖమ్మం మే 8 ప్రభాతవార్త*

: ఖమ్మం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్గా తాటిపాముల కరుణాకర్ విధుల్లో చేరారు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్గా జిల్లెల్ల మాల మోహన్ బాబు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా వారు జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తును మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు,




## ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది

### ఎం జె ఎఫ్ అధ్యక్షులు దర్శనం రాంబాబు

*.మాడుగుల పల్లి , మే 08ప్రభాత వార్త*



ప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తేనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి,సామరస్యం నెలకొంటుందని ఎంజేఫ్ మిర్యా లగూ డ డివిజన్ అధ్యక్షులు దర్శనం రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోని అన్ని దేశాది నేతలు ఏకమై ఉగ్రవ్నాదను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు.పహాల్గం లో అమాయక ప్రజలను, పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్ద ని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో విరోచిత దాడులు చేసిన భారత సైన్యం పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షి ంచాలని కోరారు.

ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది ఎం జె ఎఫ్ అధ్యక్షులు దర్శనం రాంబాబు.మాడుగుల పల్లి , మే 08ప్రభాత వార్త ప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తేనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి,సామరస్యం నెలకొంటుందని ఎంజేఫ్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు దర్శనం రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోని అన్ని దేశాది నేతలు ఏకమై ఉగ్రవ్నాదను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు.పహాల్గం లో అమాయక ప్రజలను, పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్ద ని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో విరోచిత దాడులు చేసిన భారత సైన్యం పాత్ర మరువలేనిదని కొనియాడారు. ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షి ంచాలని కోరారు.

నేటి నుంచి సంభాద్రి లక్ష్మీ ృనరసింహస్వామి

# నేటి నుంచి సంభాద్రి లక్ష్మీనరసింహస్వామి (గుట్ట) బ్రహ్మోత్సవాలు

*ఖమ్మం కల్చరల్ మే 8 ప్రభాతవార్త:*

స్వయంభు ప్రాచీన దివ్య క్షేత్రమైన ఖమ్మం శ్రీ సంభాద్రి లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 9 శుక్రవారం నుండి 13 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు . శుక్రవారం సాయంత్రం సాయంకాల అర్చన విశ్వకేసిన పూజ పుణ్యావాచనం దీక్ష ధారణ అంకురార్పణ అజాస్టర్ దీపరాధన ధ్వజపట ప్రత్యక్ష విశేష పూజ బలిహరణం నీరాజన మంత్రపుష్పం పూజలు ఉంటాయని తెలిపారు. 10 న వైశాఖ శుద్ధ త్రయోదశి ఉదయం 5:30 కు మంగళ వాయిద్యం ప్రాతకాల అర్చన పానకాభిషేకం విశేష పూజ బాల భోగ నివేదన సుదర్శన యాగం తదితర పూజలు జరుగుతాయి. 11న శ్రీ నరసింహ జయంతి సుదర్శన యాగం మంత్రపుష్పం గిరి ప్రదక్షణ స్వాతి నక్షత్ర జ్యోతి , నరసింహ సంబద్భవ దర్శనం, 12న కళ్యాణ మహోత్సవం,ఉదయం 9:30 నుండి మూలవిరాట్ కు 108 కలశాల తో అభిషేకాలు , ముత్యాల తలంబ్రాలు ఊరేగింపు రాత్రి ఏడు గంటలకు శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి దివ్య కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. 13న చక్ర స్నానం సుదర్శన యాగం పూర్ణ హాహుతి , ద్వాదశ ప్రదక్షి ణలు, ధ్వజాహారోన ఉంజల్ సేవలు వేద ఆశీర్వచన పఠనం నిర్వహిస్తారు. భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు కోరారు

# 15న మత్స్యకారుల సమస్యల పై ధర్నా

*హుజూర్ నగర్ టౌన్, మే 8, ప్రభాతవార్త :* మత్స్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మత్స్యకారుల మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని టీఎం కె ఎం కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు. మత్స్య కార్మిక మహాధర్నా పోస్టర్ ను సిపిఎం కార్యాలయంలో మత్స్య కార్మికు ల సంఘం నాయకుల తో కలిసి గురువారం ఆవిష్కరించిన అనంతరం మాట్లాడు తూ ఈ ఏడాది ఉచిత చేప పిల్లలకు బదులు గా మత్స్య సొసైటీల జలవ నరులకు సరిపోయేంత చేప పిల్లల కొను గోలు కోసం మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని కోరారు, అన్ని ప్రాంతాల్లో కబ్జాల కు గురైన చెరువులు, కుంటలు, కాల్వల ను మత్స్య అభివృద్ధి సంక్షేమ శాఖ శాటిలైట్ ద్వారా సర్వే చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి బీ స్కీములు పునరుద్ధరించాలని మత్స్యకా రులకు 90!! సబ్సిడీ తో అటు టూ వీలర్స్ , ఫోర్ వీలర్స్ వాహనాలు 90 శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరు చేయాలని కోరారు 50ఎండ్లు నిండిన మత్స్యకారు లకు వృద్ధాప్య పింఛను ఇవ్వడం తోపాటు అన్ని ప్రాథమిక మత్స్య సొసైటిలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశా రు. జిల్లాలో పట్టణీకరణ, పారి శ్రామిక అభివృద్ధి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫియా పెద్ద ఎత్తున చెరువులు, కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నా అధి కారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాలకు గురైన చెరువు లు, కుంటలు కాల్వల ను కాపా డాలన్నారు. మత్స్య కార్మికుల



కు రుణాలతో పాటు సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరారు. మే 15 న జాతీయ మత్స్యకారుల డిమాండ్స్ డే సందర్భంగా టిఎంకె ఎం కె ఎస్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మత్స్యకారుల మహా ధర్నా నిర్వహి స్తున్నామని మత్స్య కారుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, టి ఎం కె ఎం కె ఎస్ జిల్లా సహా య కార్యదర్శి పోసన బోయిన హుసే న్, జిల్లా ఉపాధ్య క్షులు చింతకాయల మల్లయ్య పిట్టల నాగేశ్వర రావు గుండెబో యిన సముద్రం, వాడపల్లి నరసయ్య, పంగ వెంకటి, రేపా కుల మురళి తదితరులు పాల్గొ న్నారు,

# జిల్లా మహిళా అధ్యక్షురాలు దీపకు సన్మానం

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త* : సూర్యాపేట జిల్లా రజక సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన హుజూర్ నగర్ కు చెందిన గూడెపు దీప కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యం లో గురువారం పట్టణంలోని బీసీ భవన్లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, బొడ్డు గోవింద రావు లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్స రాలు దాటిన జనాభా ప్రాతిపది కన నేటికి బీసీలకు సరైన ఉద్యో గ, ఉపాధి రాజకీయ అవకాశాలు రాక అనేక ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల కు అన్ని రంగాల్లో సమాన అవకా శాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదించాలని అప్పుడే బీసీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారని అన్నారు. కులగ ణన చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, దేశ వ్యాప్తం గా కుల గణన చేపట్టాలని నిర్ణ యం తీసుకున్న కేంద్ర ప్రభుత్వా నికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, ఒరు గంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి, గూడెపు బాలు, కర్నె కృష్ణ, పారేపల్లి నరసింహా రావు, తంగేళ్లపల్లి చారి, కాల్వ వెంకటే శ్వరరావు, పాల్గొన్నారు.

# ఉచిత శిక్ష వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త:* విద్యార్థులు వేసవికాలం సెలవులు అందిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఎం ఈ ఓ భూక్య సైదా నాయక్ అన్నారు హుజూర్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, వాలీబాల్, స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాసం పై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ శిబి రం మే 8 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ శిబిరం లో ప్రత్యేక నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ శిబిరానికి వచ్చే విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజే స్తామని తెలిపారు. ఈ శిబిరం లో శిక్షణ పొందడానికి 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యా ర్థులు అర్హులని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జయప్రద, తాతరాజు శ్రీనివాస్, క్యాంపు కో ఆర్డినేటర్ జనార్దన్ రెడ్డి, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షకులు అపర్ణ, డ్రాయింగ్ మాస్టర్ రాజు, క్రాఫ్ట్ శిక్షకు రాలు లక్ష్మి ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధ్యాపకులచే బోధన

*నేరేడుచర్ల మే 8 ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన, ఉత్తమ అధ్యాపకులు పాఠ్యాంశాలను బోధిస్తారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకరమణ అన్నారు. గురువారం గరిడేపల్లి మండలం పొనుగోడు, వెంకట్రాంపురంతో పాటు నేరేడుచర్లలో పలు గ్రామాల్లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా కళాశాలలో విద్యాబోధన అందిస్తుందన్నారు. కార్పోరేట్ మోజులో పడి పైసలు ఖర్చు చేసి అప్పులు పాలు కావొద్దని తల్లితండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెన్నెల సునిత, వీరేషు, వీరు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన అధ్యయనోత్సవాలు.

*మఠంపల్లి మే 08 ప్రభాతవార్త.*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్వామివారి తిరు కళ్యాణ మహోత్స వాలు ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా గురువారం ఆలయంలో అధ్యయన ఉత్స వాలను దేవస్థాన అర్చకులు ఆధ్యాత్మికంగా నిర్వహించారు అధ్యయన ఉత్స వాలు ప్రారంభ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురావాలి



*గరిడేపల్లి, మే 8, ప్రభాతవార్త :*

గరిడేపల్లి రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కోరారు. గురువారం మండలంలోని గానుబండలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టం ప్రకారం ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధరణి ద్వారా పరిష్కారం కానీ పెండింగ్ సమస్యలను రైతులు భూభారతి చట్టంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తమ సమస్యలను రుజువులతో కూడిన పత్రాలతో అధికారుల దృష్టికి తీసుకు వచ్చినట్లయితే నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. రైతులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సరస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, ఆర్ ఐ ప్రవీణ్ తోపాటు పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రూ.16 లక్షల ఖర్చుతో మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ





*మేళ్లచెరువు మే 8 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో దివీస్ ల్యాబొరేటరీ వారు రూ.16 లక్షల ఖర్చుతో భారీ స్థాయిలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గురువారం సంస్థ అధికారి బొప్పూడికిశోర్‌కుమార్, ఆలయ ఛైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి చేతుల మీదుగా పా ్లంట్‌ను ప్రారంభించారు.ప్రారంభ సభలో దివీస్ ల్యాబొరేటరీ అధికారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదగిరిగుట్ట దేవాలయంలో 17, వేములవాడ దేవాలయంలో 6,భద్రాచలంలో 6, బాసరలో 5, కొండగట్టులో 2, చెరువుగట్టులో 2, వరంగల్ భద్రకాళీ ఆలయంలో 2, కీసరగుట్టలో 2, కాళేశ్వరంలో 1,మేళ్లచెరువులో 1 మొత్తం మీద 44 మినరల్ వాటర్ ఆర్వో ప్లాంట్‌లను రూ.7 కోట్ల 26లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసి ఆలయాలకు బహుకరించామని అన్నారు. ఆలయ ఛైర్మన్ శంభిరెడ్డి మా ట్లాడుతూ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, దివీస్ ల్యాబొరేటరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, నర్సింహమూర్తిశర్మ, ఒరుగంటి నర్సింహారావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి,సుంకరబోయిన చందర్‌రా వు,కమతం శ్రీనివాసరావు,ఉప్పతల శంకర్,కాకునూరు వెంకటరెడ్డి,గజ్జెల శంకరరెడ్డి, శెట్టి రామచం ద్రరావు, త్రిపురం నర్సింహారెడ్డి,గజ్జెల కొండారెడ్డి, ముడెం, సాముల శ్రీ నివాసరెడ్డి,బండ్ల భిక్షమయ్య,కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు,ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, మాజీ చైర్మన్లు,గ్రామపెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్యదేవుని అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు మే 8 ప్రభాతవార్త*





స్థానిక శ్రీగోదా భూనీళ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వ ం ్ ని ా ్వ వి ు ఆలయంలో,ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండరామాలయంలో గురువారం మోహినీ ఏకాదశి, మరియు అన్నవరంలో కళ్యాణోత్స వం సందర్భంగా శ్రీసత్యనారాయణస్వా మివారికి అనేక అర్చనలు, అభిషేకములు, హారతులు, వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీశ్రీగోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 332వ ఆరాధన మహోత్స వములు, శాంతికళ్యాణ మహోత్స వములు వైభవంగా జరిగాయి. స్థా నిక శ్రీషిర్డీ సాయిబా బా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు కను ్నలపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,ధనుంజయశర్మ,సుదర్శన ం ప్ర సాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వా మదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచారు ్యలు భక్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*నేరేడుచర్లమే 8 ప్రభాతవార్త*

నేరేడుచర్లమండలం మేడారం గ్రామానికి చెందిన మామిడి మంగమ్మ, రెడ్డిపొంగు మరియమ్మకు మంజూరైన కళ్యాణలక్ష్మి ్మ చెక్కులను గురువారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సురిగి సైదులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయా మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, నాయకులు కట్టా రామారావు, కట్టా కృష్ణయ్య, తోట శ్రీనివాసరావు, మామిడి వెంకన్న, ముక్కంటి, రామకృష్ణ తదితరులు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను సూపర్ చెక్

*తుర్కపల్లి, మే 8 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, బద్దు తండా గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సూపర్ చెక్ కార్య క్రమంలో తహసిల్దార్ దేశ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి సాయి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా గొంగిడి జన్మదిన వేడుకలు



*ఆలేరు ,మే 8 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించరు. ఈ సందర్భంగా నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాధపాక నాగరాజు, మాజీ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్ ,జింకల రామకృష్ణ, దయ్యాల సంపత్, హరి కృష్ణ, మామిడాల భాను,కొలుపుల హరినాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



*ఆలేరు మే 8 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపాలిటీ 8 వ వార్డు చెందిన ఇమ్మడి బాల్న ర్సయ్య (పంబాల) అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ పీసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, రాష్ట్ర ఓ బి సీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, శికిలం శ్రీనివాస్, జెట్టసిద్దులు ఎండి సలీం ,కట్టె గుమ్ముల సాగర్ రెడ్డి, శ్రీ అశోక్ ,ఆలేటి పాండు, తుంగ కుమార్, అంగడి ఆంజనేయులు, ఉదయ్ ,పాము అనిత ,తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డ్ గోదాముల పరిశీలన



*తుర్కపల్లి, మే 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మార్కెట్ యార్డ్ గోదాముల్లో రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు లారీల ద్వారా దించి నిల్వ చేస్తున్న ప్రక్రియను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద సంచుల్లో నింపిన ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయడానికి లారీల కొరత లేకుండా చూడాలని లారీల కాంట్రాక్టర్లకు తెలిపారు. లారీల ద్వారా వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు లారీలను ఆపకుండా త్వరగా ఆన్ లోడ్ చేసి కేంద్రాల వద్దకు పంపాలని మిల్లర్లకు సూచించారు

## సిందూర్ కు సంఘీభావంగా టిఆర్ఎస్ ప్రదర్శన



*రాజాపేట, మే 8 ప్రభాతవార్త*

పాక్ ఉగ్రవాదులపై భారత సైన్యం సింధూర్ ఆపరేషన్ కు మద్దతు తెలుపుతూ గురువారం రాజపేట పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ కూడలి వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. జాతీయ జెండా చేత పట్టుకొని నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. “పాకిస్తాన్ డౌన్, “ భారత్ మాతాకీ జై“ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీగోపగాని బాలమని యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బేగంపేటకు చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షులు భోగ హరినాథ్, సందేల వెంకటేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, బూరుగు నర్సిరెడ్డి, గుర్రం నరసింహులు, మొలుగు సోమలింగం, కాకల ఉప్పలయ్య, సకినాల ఉపేందర్, గంధ మల్ల సురేష్, గజ్జల రాజు,పంబ కరుణాకర్ చెరుకు కనకయ్య, ఎల్లమ రాజు, సంఘీ ఉపేందర్, పెద్దులు,, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, వరుణ్ రమేష్, ఏమ్మా భాస్కర్, మడవత్ లక్ష్మణ్ నాయక్, వాన రాసి కనకయ్య, పాల్గొన్నారు.

## రాజపేటలో మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*రాజాపేట మే 8 ప్రభాతవార్త*



ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ జన్మదిన వేడుకలు గురువారం రాజాపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీగోపగాని బాలమని యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బేగంపేటకు చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షులు భోగ హరినాథ్, సందేల వెంకటేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, బూరుగు నర్సిరెడ్డి, గుర్రం నరసింహులు, మొలుగు సోమలింగం, కాకల ఉప్పలయ్య, సకినాల ఉపేందర్, గంధ మల్ల సురేష్, గజ్జల రాజు,పంబ కరుణాకర్ చెరుకు కనకయ్య, ఎల్లమ రాజు, సంఘీ ఉపేందర్, పెద్దులు,, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, వరుణ్ రమేష్, ఏమ్మా భాస్కర్, మడవత్ లక్ష్మణ్ నాయక్, వాన రాసి కనకయ్య, పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గ ఆపద్బాంధవుడు, బాహుబలి గా పాల్గొన్నవారు ప్రశంసించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు మిఠాయి పంపిణీ చేశారు.

## ఆర్థిక సాయం

*రాజాపేట, మే 8 ప్రభాతవార్త*



ఇటీవల ఆరోగ్య సమస్యలతో, కాలు పొడగొట్టుకుని బాధపడుతున్న కాసుల బాలస్వామికి గురువారం హరే రామ హరే కృష్ణ భక్తబృందం తరఫున రూ.3400 విరాళాన్ని అందించారు. బేగంపేట గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో బాలస్వామి తన వంతు కృషి చేశాడాన్నారు.ఈ కార్యక్రమంలో హరేరామ హరేకృష్ణ భక్తబృందం అధ్యక్షులు చెడదీపు సత్యనారాయణ , ఉపాధ్యక్షులు భోగ వసంత, కార్యదర్శి భోగ నిర్మల, చెడదీపు శ్రావణి, అంబాబాయ్, కవిత, నల్ల చంద్రకళ, బాలమణి, నెమిల అంజమ్మ, జయమ్మ, ఉమ, చిన్నం భాగ్య, గుజ్జ భాగ్య, తులసి మానస, రాజేశ్వరి, వీరమని, పెంట విజయ,సంధ్యారాణి, కాముని విజయ,భోగ హరినాథ్, దిలీప్, సిద్దు, విశ్వేశ్వరి, ఊర్మిళ, సింగిరెడ్డి సుమతీ, వనజ పాల్గొన్నారు.




## ఎస్ఎస్సి టాపర్స్‌కు సత్కారం



*రాజాపేట మే 8 ప్రభాతవార్త*

రాజాపేటకు చెందిన మండలంలో 2024 25 ఎస్ఎస్సి టాపర్స్ ను రాజపేటకు చెందిన నమ్మెల కేదారే గౌడ్ గురువారం సత్కరించి అభినందించారు. జడ్పీ హెచ్ ఎస్ రాజాపేట విద్యార్థిని మండల స్థాయి రెండవ ర్యాంకు సాధించిన చింతల సత్యం కూతురు చింతల హాసిని మండల మూడవ ర్యాంకు మాంటిస్సోరి విద్యార్థిని పెంట రమేష్ కూతురు శృతిని స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ శాలువతో సన్మానం చేసి తన వంతుగా నగదు బహుమతి ఒక్కొక్కరికి 2000 రూపాయలు చొప్పున అందజేశారు. భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమాలలో అంబేద్కర్ నగర్ కాలనీవాసులు మాజీ ఎంపీటీసీ ఎర్ర గోకుల కృష్ణ, రాజపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని నవీన్ కుమార్, గుర్రం పాండు, ఠాగూర్ కిషన్ సింగ్, గొల్లన స్వామి, రేగు శ్రీశైలం, చంద్రమోళి, తలారి పోచయ్య, గొల్లన ప్రశాంత్ , సంగం మధు ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల ప్రశాంత్, సగ్గు లక్ష్మణ్, మండల కాంగ్రెస్ టౌన్ యూత్ అధ్యక్షుడు పిండి కూర మహేష్ కొత్త ఉమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు భరత్ కుమార్ గడ్డం కృష్ణ కొత్త ప్రవీణ్ అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగ స్థాయిలో ఉండాలని సమాజంలో చదివే నిజమైన విలువ నమిల కేదారి గౌడ్ అన్నారు. చేనేత శాలువాతో టాప్పర్స్ ను సన్మానించారు.

## రాజపేటలో నగర సంకీర్తన

*రాజాపేట, మే 8 ప్రభాతవార్త*



రాజపేటలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో రేపాక భాగ్యలక్ష్మి , నాళ్ల పద్మ, పెద్ది సంతోషిని, చామకూర అరుణ, బల్ల దామోదర్, కోనూరు బిక్షపతి, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, ఉప్పల రమేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## చల్లూరు లో గ్రామ కమిటీ ఏర్పాటు

*రాజపేట, మే 8 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు గ్రామ పంచాయతీ, ఉన్నత పాఠశాల వద్ద గురువారం వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 నియమావలి 2011ముఖ్యంశాంలు సూచించే ఫ్లెక్సీ ఆవిష్కరణ, కరపత్రాల పంపిణి, అవగాహన కార్యక్రమం, గ్రామ కమిటీ ఏర్పాటు చేసారు. తాజా మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, బొంత సుధాకర్, బాలమల్లయ్య, బాలనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. కాల్వాపల్లి, బసంతాపూర్ గ్రామ పంచాయతీల వద్ద జరిగిన కార్యక్రమం లో, గ్రామస్థులు, కార్యదర్శి, కారోబార్, రాపోలు రామచంద్ర రెడ్డి,బల్ల దామోదర్, డాక్టర్ బోగ జ్ఞానేందర్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఐకెపి కేంద్రాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, దండ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల, లారీల కొరత మూలంగా కొనుగోలుకు తీవ్ర జాప్యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట అయిన ధాన్యం మిల్లుల వద్ద దింపుకుని సందర్భంగా బాగా ఆలస్యం అవుతుందన్నారు. ఐకెపి కేంద్రాలకు మూడు, నాలుగు రోజులకు లారీలు వస్తున్నాయన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల ద్వారా అమ్ముకున్న వరి ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. తరుగు పేరుతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కోత విధించడాన్ని ఉపసమరించుకోవాలన్నారు. ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో



కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి,కొప్పుల రజిత, మేదర మెట్ల వెంకటేశ్వరరావు, పళ్ళ సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామిరెడ్డి, దుగ్గి బ్రహ్మం, షేక్ సైదా,నాయకులు బుర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, వల్లపు దాసు సాయికుమార్, గుంజ వెంకటేశ్వర్లు, దండ శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవయ్య, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## మూన్నాళ్ళ ముచ్చటగా సన్నబియ్యం సరఫరా

తుంగతుర్తి .ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వం ఆర్భాటంగా గత నెలలో ప్రారభించిన సన్న బియ్యం పథకం మూన్నాళ్ళ ముచ్చటగా మారిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మెజారిటి రేషన్ శాపులకు ఈ నెలకు సంభందించిన రేషను బియ్యం పంపిణి జరగలేదని అన్నారు. ఈనెలలో రెండు రోజులు మాత్రమే డీలర్ల వద్ద ఉన్న గత నెలలో బ్యాలెన్స్ ఉన్న బియ్యాన్ని ఇచ్చారని. ఈనెల కు సంభందించిన బియ్యం రాలేదని లబ్ధిదారులకు చెప్పడం తో వారు నిరాశతో తిరుగు మొఖం పడుతున్నారని అన్నారు. మండల గోదాంలో సరుకు సరిపడా నిల్వ లేదనేది నగ్న సత్యం అని అన్నారు. రోజు వారీగా ఒకటో రెండో లారీల బియ్యం వస్తే అక్కడక్కడా కొన్ని షాప్ లలో పంపుతున్నారని అన్నారు.. ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా సమగ్రంగా ప్రజల అవసరాలకు సరిపడా అమలు చేయడం లేదని అన్నారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండ గాని రాములు గౌడ్ ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## పేద ప్రజల అభ్యున్నతికే పలు పథకాల అమలు

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

తుంగతుర్తి. మే .ప్రభాతవార్త,

ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలు కూడా ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వాలని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ అన్నారు . గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్షి ్మ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తుందని ఇది పేద ప్రజానీకానికి ఎంతో ఊర టఇస్తుందని అన్నారు .అలాగే ఉచిత విద్యుత్ పథకం గ్రామాల్లో అమలవుతుందని ప్రజలపై ఆర్థిక భారం తగ్గిందని అన్నారు. రైతు రుణమాఫీ తో రైతుకు ఆర్థిక భారం తప్పిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేద ప్రజ లే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు .గత ప్రభుత్వం ఏ ఒక్క పేదవానికి ఇల్లు ఇవ్వలేదని కానీ తమ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వ్యయంతో పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో 3600 ఇండ్లు ఇచ్చామని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన హాస్టల్ భోజనం అందిస్తూ కాస్మోటిక్ చార్జెస్



పెంచడం జరిగిందని అన్నారు. గత పాలకుల నిరక్ష ్యం మూలంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కులను 60 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయనంద్ ఎంపీడీవో శేష్ కుమార్ డిసిసిబి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిటి కంట్లమయ్య ఆర్ ఐ శ్రీనివాస్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పల రాంబాబు వీరబోయిన చింతకుంట్ల బాబు ప్రవీణ్ రెడ్డి.కలకోట్ల మల్లేశంలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి . మే 8. .ప్రభాతవార్త,



ప్రత్యేక క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ ప్రత్యేక క్యాంపును ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమ్మర్ ప్రత్యేక క్యాంపు ద్వారా విద్యార్థులు మానసిక శారీరక వికాసాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ క్యాంపులో కోకో ,వాలీబాల్, హ్యాండ్ రైటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ ,కంప్యూటర్ , డ్యాన్సి ంగ్ వంటి వాటిలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ శిక్షణ మే 25 వరకు ఉంటుందని తెలిపారు. ఈ క్యాంపుకు మండలంలోని విద్యార్థులు ఎవరైనా పాల్గొన వచ్చునని తెలిపారు. క్రీడలకు పిడి యాకయ్య ,పిఈటి శ్రీను ,కోకో సహదేవ్ ,సురేష్, కంప్యూటర్ కు లావణ్య ఇన్చార్జిలుగా ఉంటారని తెలిపారు. ఈ క్యాంపు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాపారములు వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట టౌన్, మే 8, ప్రభాతవార్త:

యువత స్వశక్తితో ఎదుగుతూ, వ్యాపారంలో వినియోగదారుల మన్ననలు పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో నూతనముగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస బగారా కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు.నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ డైరెక్టర్ వీరన్న నాయక్, జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాగుల వాసు, రుద్రంగి రవి, పందిరి మల్లేష్,అబ్దుల్ రహీం, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నర్సి ంగ్ మహేష్, కోల నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, నాని, గడ్డం వెంకన్న, నిర్వాహకులు దేవులపల్లి శివ సుమన్(సన్ని), సూర్య తేజ, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూ/భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం 2025 ను రూపొందించటం జరిగిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ సహాయం కోసం జిల్లాలో లైసెన్స్ సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వడానికి లైసెన్స్ సర్వేయర్ ల నుండి దరఖాస్తులను మీ సేవ ద్వారా ఈనెల ఐదు



నుండి 17 వరకు ఆహ్వానించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా నియమించబడుతుందని కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ సర్వేయర్లకి ఈనెల 26 నుండి జూలై 26 వరకువరకు (50 పని దినాలు) ఇవ్వటం జరుగుతుందని, సర్వేయర్లు ఈ నెల 17లోపు మీసేవ సెంటర్ ద్వార ధరఖాస్తు చెసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

వేసవి సెలవుల్లో విద్యాశాఖ విద్యార్థుల సౌకర్యార్థం క్రీడలతో పాటు పలు అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు, పెద్దదేవులపల్లి, దుగ్గేపల్లి, చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జూన్ 5 వరకు ఉదయం 8:30 నుండి 11:30 గంటల వరకు 11 నుండి 14 ఏళ్ల వయసు మధ్య గల విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగపడేలా వారి అభిరుచుల మేరకు కబడ్డీ, వాలీబాల్, కుట్లు, అల్లికలు, నృ త్యం,స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలు నేర్పించడంతోపాటు స్నాక్స్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. తనతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చల్లా రవి కుమార్ యాదవ్, కం దుకూరి బాబు, ఉమ్మడి సైదిరెడ్డి ఇలా ఆధ్వర్యంలో అందుకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ శిక్షణ శిబిరాలలో ఎక్కువమంది విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
తెలంగాణ అకాడమి ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీసేవా కేంద్రాలలో లైసెన్స్ సర్వేశిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తు చేయవచ్చున్నారు. ఎంపిక అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50పనిదినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియెట్ అర్హతతో



పాటు, ఐటిఐ సివిల్ విభాగంలో డ్రాఫ్ట్‌మెన్, డిప్లొమా,బి.టెక్ ఇతర సమాన అర్హత కలిగి ఉండాలన్నారు. ఈ నెల 17లోగ మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## భారత సైన్యానికి నా సెల్యూట్

*బయ్యారం,మే8,ప్రభాతవార్త:*



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మిస్సైళ్లతో మెరుపుదాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై బయ్యారం మండల బిజెపి నాయకులు తుమ్మల శ్రీనివాస్ స్పందిస్తూ పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసిన భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని పెర్కొన్నారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలని ప్రతి ఒక్కరం భారత సైన్యానికి అండగా ఉందామన్నారు. భారత భూభాగంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ ఉన్నతంగా నిలుస్తుందని మన ఐక్యత బలంతో మన సైనికుల ధైర్యంతో ప్రతిస్పందిస్తారని అన్నారు. భారత సైన్యాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని వారికి వెన్నుదన్నుగా నిలబడుతామన్నారు.

## జాగ్రత్తలతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,మే8,ప్రభాతవార్త:*




ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లైతే అన్ని వ్యాదుల నుండి ఉపశమనం పొందవచ్చని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం స్థానిక పిహెచ్‌సిలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలో ఆరోగ్యసిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రరక్తకణాలలో ఉండే హిమోగ్లోబిన్‌ను శరీరానికి తగినంతగా ఉత్పత్తి చేయనప్పుడు ఏర్పడే వ్యాది తలసేమియా అన్నారు. హిమోగ్లోబిన్ రక్తంలోని రక్తంలోని ఆక్సిజన్‌ను శరీరంలోని వివిధ భాగాలకు తీసుకవెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆల్ఫా, బీటా అనే రెండు ప్రొటీన్లతో ఏర్పడుతుందని తెలిపారు. తలసేమియా వ్యాది గ్రస్తుల్లో ఎముక మజ్జ శరీరానికి కావాల్సిన హిమోగ్లోబిన్, ఎర్రరక్త కణాలకు తగినంత ఆక్సిజన్ అందదన్నారు. తలసేమియా ఎక్కువగా రెండు సంవత్సరాలలోపు వారిలో ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. శరీరంలో ఎర్రరక్తకణాలు, హిమోగ్లోబిన్ ఉండాల్సిన మోతాదులో లేనప్పుడు తలసేమియాతో పాటు రక్తహీనత సమస్య కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్‌వైజర్‌లు కృష్ణ, ఆచార్యులు, ఏఎన్ఎం సరళ, నర్సబాయి, రూప్సీ, శ్రీదేవి, నాగమణి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాదిపై అవగాహన కల్పించాలి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది తలసేమియా వ్యాది గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూసెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించగా జిజిహెచ్ డాక్టర్ శ్రీనివాస్‌తో కలసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 167మంది చిన్నారులు తలసేమియా వ్యాదితో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుసంబంధ వ్యాది అని వ్యాదితో బాధపడుతున్న వారు, కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే మేనరిక వివాహాలు కూడా సరికాదన్నారు. వీరికి తరచుగా రక్తమార్పిడి అవసరం ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాది లక్షణాలను మనం గుర్తించవచ్చని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్య భారిన పడుతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు,మూడు వారాలకు ఒకసారి రక్తమార్పిడి అవసరం ఉంటుందని తలసేమియా వ్యాదితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు, తలసేమియా స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టీహబ్, పాలియేటివ్ కేర్, డిఐఈసిఎస్ సిబ్బంది, టిహబ్ మేనేజర్ అనురాధ, హెచ్ఈఓ కెఎల్ఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్‌వైజర్ బ్రహ్మచారి, ల్యాబ్ టెక్నిషియన్‌లు ఏఎన్ఎంలు, ఆశాలు, ఫిజియో థెరపిస్ట్‌లు, డిఐఈసి మేనేజర్ విఘ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభిస్తాం

### -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే8,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్‌వెజ్‌మార్కెట్‌ను అతి త్వరలో ప్రారంభిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో ఉన్న కూరగాయల సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయాలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితర నిత్యావసర వస్తువులు అన్ని ఒకేచోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు



చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రద్దీని తగ్గించేందుకు మార్కెట్‌కు వచ్చే వారికి ట్రాఫిక్ తదితర సమస్య లేకుండా అవకాశం ఉన్న అన్ని వైపుల రోడ్లు అనుసందానం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట డిఈ ఉపేందర్, జిల్లా, పట్టణ నాయకులు, అధికారులు ఉన్నారు.

## పూలె రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మానుకోటలోనే కొనసాగించాలి

### -ఎమ్మెల్యేకు వినతి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
జిల్లాలోని మహత్మజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలను మహబూబాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 2023-24లోనే మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాల రావడం జరిగిందని సరైన భవనాలు లేవనే నేపంతో హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం సోమిడిలో ఈ కళాశాల కొనసాగుతుందన్నారు. జిల్లాలో బిసి నిరుపేద మహిళ విద్యార్థినిలు అక్కడకు వెళ్లలేక చదువుకు దూరం అవుతున్నారన్నారు. అట్టి కళాశాలను మహబూబాబాద్‌లోనే కొనసాగించి బిసి పేద మహిళా విద్యార్థినిలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మహత్మజ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల మహబూబాబాద్‌లో కొనసాగేలా చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చినట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్‌గౌడ్, శ్రీధర్, లింగాల వీరభద్రం, వీరన్న, వెంకన్న, వెంకట్‌గౌడ్, కుమారస్వామి, శంతన్ రామరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే8,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ పట్టణకేంద్రంలోని ఎరువుల డీలర్ షాపులను మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ఎరువుల డీలర్ షాపులు కళ్యాణ్ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసీడ్స్, బాలాజి అగ్రిమాల్, కిసాన్ అగ్రిమాల్, ప్రాథమిక సహకార సంఘాలను తనిఖీ చేశారు. డీలర్ గోడౌన్‌లలో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్‌లు, ఈపాస్ మిషన్‌లో ఎరువుల వివరాలను తనిఖీ చేశారు. ప్రతి బస్తాకు లెక్క ఉండాలని డీలర్‌లకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి ఉన్నారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ టౌన్,మే8,ప్రభాతవార్త:*




కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న పాత చట్టాలను కొనసాగిస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట శాపంగా మారాయన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికుల్లో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి పర్మినెంట్ చేయాలన్నారు. కొత్తగా వచ్చిన లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికుల బ్రతుకులు దుర్భరం అవుతాయని వెంటనే వాటిని రద్దుచేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, మంగిలాల్, ఆవుల వీరన్న, లక్ష్మీ, ఎలేంద్ర, వెంకటమ్మ, శ్రీనివాస్, భాస్కర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి అన్యాయం

*సూర్యాపేట టౌన్, మే 8, ప్రభాతవార్త:*

విజయవాడలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి అన్యాయమని జర్నలిస్టు సంఘాల నాయకులు మండిపడ్డారు. గురువారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో వివిధ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘాల నాయకులు ఐతగాని రాంబాబు, బంటు కృష్ణలు మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు పత్రికలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నాయని తెలిపారు. అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడుస్తున్నాయని తెలిపారు. ఎలాంటి నోటీసులు లేకుండా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడులు చేయడాన్ని సూర్యాపేట జర్నలిస్టుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. మీడియాను అణచివేయాలని చూస్తే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలపై దాడిచేసి ఏ పార్టీ, ప్రభుత్వం వల్ల కాదన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం రాజ్యాంగం కల్పించిన భావస్వేచ్ఛ ప్రకటనపై దాడి చేయడం సిగ్గు చేటన్నారు.



ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్పా పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం అన్యాయమని చెప్పారు. అలాగే జర్నలిస్టు నాయకుడు కందుకూరి యాదగిరి సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడిని ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో సాక్షి ఆర్‌సీ ఇంచార్జి వర్ధెల్లి అరుణకృష్ణ, సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ అనమాల యాకయ్య, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు విజయ్, ఊట్కూరి రవీందర్, బచ్చు పురుషోత్తం, ఫకీరు సైదిరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, శ్రీనివాస్, బొడ్డు నాగరాజు, దుర్గం బాలు, అహ్మద్‌పాషా, చవగాని నాగరాజు, తండు సైదులు, గునగంటి అంజయ్య, తొండల నాగరాజు, రామచందర్‌రాజు, జలగం మధు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా వీరమల్ల వెంకన్న

*నూతనకల్.. మే 08 ప్రభాత వార్త.*



.సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వీరమల్ల వెంకన్న ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు చిలకరాజు శ్రీను తెలిపారు.గురువారం అధ్యక్షునిగా ఎన్నికైన వెంకన్నకు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు.రజక సంక్షేమ సంఘం అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ చేరాల ప్రకాష్ ఆదేశాల మేరకు రజక సంక్షేమ అభివృద్ధికి సంఘ సభ్యులు కృషి చేయాలని కోరారు.నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులకు,వర్కింగ్ ప్రెసిడెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రజక సంక్షేమ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ ను పరామర్శించిన నాయకులు

*రామన్నపేట, మే8 ప్రభాతవార్త*

రామన్నపేట మండలానికి చెందిన ఓ ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ బూరుగు వెంకటేష్ మాతృమూర్తి బూరుగు లక్ష్మమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మండల కేంద్రంలోని వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీ అధ్యక్షులు కందుల హనుమంతు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డిరామన్నపేట పట్టణ కేంద్రం లోని ప్రముఖ పత్రికా విలేకరి బూరుగు వెంకటేశం మాతృమూర్తి పరమాపదించడం తో, స్థానిక కాంగ్రెస్ నాయకుల



ద్వారా విషయం తెలుసుకొన్న మల్లికార్జున స్కూల్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారేపల్లి మల్లారెడ్డి గురువారం వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అనారోగ్య కారణాల వల్ల విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట పట్టణ మాజీ సర్పంచ్, మాజీ ప్రదేశిక సభ్యులు ఆకవరపు మధుబాబు ను మల్లారెడ్డి పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూనూరు కృష్ణగౌడ్, తదితరులున్నారు

## ఘనంగా పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

*ఆత్మకూరు(ఎం) మే 8 ప్రభాతవార్త:*



మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి అనుగ్రహంతో గ్రామం పచ్చగా ఉండాలని ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆకాంక్షి ంచారు. గురువారం నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పలు హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ఉప్పలయ్య, ఆంజనేయ స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ డైరెక్టర్ గా డాక్టర్ అహెంతం శాంత సింగ్ బాధ్యతల స్వీకరణ.

*బీబీనగర్, మే 8 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ ఇంచార్జ్ డైరెక్టర్ గా డాక్టర్ అహెంతం శాంత సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంగళగిరి ఎయిమ్స్ లో డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అహెంతం సంత సింగ్ కు బీబీనగర్ ఎయిమ్స్ లో ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన డైరెక్టర్ వికాస్ బాటియా భువనేశ్వర్ ఎయిమ్స్ కు వెళ్లారు.

## ఉత్తమ ఎపిఎం అవార్డు అందుకున్న శ్రీనివాస్

*బీబీనగర్, మే 8 ప్రభాతవార్త:*

2024 25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభకు గాను బీబీనగర్ మండలం కు ,ఉత్తమ ఎపిఎం శ్రీనివాస్ ను ఎంపిక చేయడం తో గురువారం మహాత్మా జ్యోతి భా పూలే ప్రగతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క దనసరి, ప్రిన్సిపల్ సెక్రటరీ పిఆర్ ఆర్డీ లోకేష్ కుమార్ ,దివ్య ఐఏఎస్ ల చేతుల మీదుగా అవార్డ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలానికి ఈ అవార్డ్ రావడానికి నాతో పాటు పని చేసిన మా సిసి లకు ,విఓఎ లకు,ఎస్ఎచ్ జీ మహిళకు అదేవిధంగా మండలం లోని బ్యాంకు మేనేజర్ లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షులుగా లోకదాస్ శివ ఎంపి


*బీబీనగర్, మే 8 ప్రభాతవార్త*



:జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు సమక్షంలో బీబీనగర్ మండలం కు చెందిన లోకదాస్ శివ ను నియమిస్తూ గురువారం నియమక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లోక్ దాస్ శివ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని గ్రామస్థాయి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవడం మాలల హక్కు మాలల అస్తిత్వం ఆత్మగౌరవాన్ని కోసం పోరాడుతూ మాలల్లో ఉన్న యువతను ఐక్యత కోసం పాటుపడుతూ విద్య ఉపాధి రాజ్యాధికారం కోసం మాల యువత ఏకం కావాలి అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు గారికి జిల్లా అధ్యక్షులు యాదగిరి గారికి జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు పవన్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకం తో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా కాపాడుకుంటానని విజ్ఞప్తి చేశారు.

## మాల మహానాడు మండల అధ్యక్షునిగా జువ్వి నర్సింహా

*చౌటుప్పల్, మే 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల మాల మహానాడు మండల అధ్యక్షునిగా జువ్వి నర్సింహా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఎంఎఆర్ షాదీఖానాలో జరిగిన సమావేశంలో ధర్మోజిగూడెంకు చెందిన నర్సింహాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగం నర్సింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడి యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా యనమాల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మాండారి మార్కులతో పాటు మ రో పది మందితో కమిటీ సభ్యులను ప్రకటించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం) మే 8 ప్రభాతవార్త:*



మండలంలోని పుల్లాయగూడెం గ్రామానికి చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకలకు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. గురువారం మండల కేంద్రంలోని పీఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య, కాలే మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల లో భూభారతి రెవెన్యూ సదస్సు:

*ఆత్మకూరు(ఎం) మే 8 ప్రభాతవార్త:*


ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని లింగరాజు పల్లి, కాల్వపల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ సమస్యలకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి. లావణ్య, వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిటి సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున్ రావు, పాండు, స్వప్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శత్రు సేనలపై భారత సైన్యం వీరోచిత పోరాటం

## పాకిస్థాన్ కు ఇదే సరైన గుణపాఠం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం చేస్తున్న పోరాటం అనన్య సామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సింధూరకు సెల్యూట్ అన్నారు. త్రివిధ దళాల ధైర్యసహసాలతో భారత్ గర్విస్తుందన్నారు. పాకిస్తాన్ దేశానికి ఇదే సరైన గుణపాఠం అన్నారు. భారత ప్రభుత్వం దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్థాన్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్లో శత్రు సేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోదాడలో గురువారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుద ముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్యసహసాలను దేశం చూసి గర్విస్తుందని అన్నారు. భారత వైమానిక దళంలో పనిచేసిన అనుభవం తనకుందని అందులో యుద్ధ విమానాల పైలెట్గా యుద్ధ సమయంలో పనిచేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనిచేసిన అనుభవంతో చెబుతున్నానని అంటూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా ఎంతో చాకచక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్థాన్కు సరైన గుణపాఠం నేర్పాయని ఉత్తమ అన్నారు.

## ఎకరాకు I.25లక్షల ఆదాయం, అంతర్ పంటలతో అదనంగా 4050వేల ఆదాయండ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు

### జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి

మిర్యాలగూడ. మే 8 ప్రభాతవార్త

ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుం దని అన్నారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి దామరచర్ల లో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు. ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ.1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 4050 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు



సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితినిప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలు పై కూడా ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తుందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను,జీడయ్య, మొయినొద్దీన్,తదితరులు పాల్గొని తమ అనుభవా లను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. గ్రామ రైతుల నుండి మంచి స్పందన వచ్చిందని ఏరియా ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## అమరులు ఎప్పుడూ చిరంజీవులే

### కామ్రేడ్ నిర్మల వర్ధంతి సభ ఎం డేవిడ్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు

మే 8 ప్రభాత వార్త తిప్పర్తి

ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకురాలు కామ్రేడ్ ఏనుగు నిర్మల 30వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తి మండల పరిధిలోని ఎర్రగడ్డలగూడెం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఊరేగింపు నిర్వహించి, సభ జరిపారు. అనంతరం కామ్రేడ్ ఏనుగు నిర్మల స్మారక స్థూపం పై రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో అరుణోదయ కళాకారులు పాడిన పాటలు గ్రామ ప్రజలను ఆకర్షించాయి. మరింత ఉత్తేజపరిచాయి. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులందరూ చిరంజీవులేనని కొనియాడారు. తమ కోసం కాకుండా పేద వర్గాల ప్రజల కోసం ఉద్యమించిన వారు చిరకాలం (ఎంఎల్) కార్యకర్తగా, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అనేక పోరాటాలలో క్రియాశీలకంగా పాల్గొన్నదని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించిందని అన్నారు. స్త్రీ ,పురుష సమానత్వం కై, పురుషాధిపత్య భావజాలాన్ని వ్యతిరేకిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్మించిందని అన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాళ్ల సమ్మె, కూలి రేట్ల పెంపు కోసం ఎర్రగడ్డలగూడెంలో పీడిత ప్రజలను ఏకం చేసి పోరాటాల వైపు నడిపించిందని అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ నిర్మలక్క ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నాయని, ప్రజలపై పన్నుల భారాలను మోపి కార్పొరేట్కు రాయితీలు ఇస్తున్నాయని హెద్దేవా చేశారు. కార్మికులు, కర్షకులు మోడీ నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని, 12 గంటల పని విధానం కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను దోచిపెట్టడమే తప్ప కార్మిక వర్గానికి ఉపయోగ లేదని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు పూనుకోవాలని, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు పెంచాలని, రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించాలని, రుణమాఫీ చేయాలని, నిరుద్యోగ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, 16 రకాల రేషన్ సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు అమరుల స్ఫూర్తితో, కామ్రేడ్ నిర్మలక్క అందించిన పోరాట చైతన్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి పోలే పవన్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు బిరెడ్డి సత్తిరెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, రావుల వీరేష్, జానపాటి శంకర్, పి.వై.ఎల్ జిల్లా నాయకులు అంబటి నరసయ్య, పిట్టల అనిల్, కల్లూరి అయోధ్య, పొట్లపల్లి రామకృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లాను టీ బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన బ్రోస్ ఫౌండేషన్, ఆప్టిమస్ ఫార్మాషూటికల్ సెగ్మెంట్ ఫార్మసిటికల్ లోక్ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ద్వారా టి బీ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం లోపం వలన టీవీ వస్తుంది కాబట్టి వైద్య సిబ్బంది టీవీ రోగులను గుర్తించి బలమైన ఆహారం, వైద్యం, న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించాలని టీవీ రోగుల కొరకు ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ పీఎం టీబీ ఎంబీఏ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగినది. టీబితో ఇబ్బంది పడేవారు. తప్పనిసరిగా ఆరు నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన టిబి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు ఇండస్ట్రీ వారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షేత్రగా ఉండాలని తెలిపారు.. ఈ సందర్భంగా బ్రోస్ ఫౌండేషన్ ద్వారా 4684 కిట్స్, ఆప్టిమస్ ఫార్మాసిటికల్స్ సెగ్మెంట్ లోక్ భారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా 1429 కిడ్స్ టీబీ పేషెంట్లకు అందించడం జరిగింది ఈ కిట్ నందు ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, మూడు కేజీల బియ్యం ఒక్కో టిబి పేషెంట్ కి అందించడం జరిగింది. పోషకాలతో కూడిన ఆహారం మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, టిబి ప్రోగ్రాం అధికారినీ డా. నాజియా, డా. వెంకట పాపిరెడ్డి పలమరాలజిస్ట్, డాక్టర్ శ్రీశైలం, డిపిఓ ఉమా, సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణ డీలర్లు నియమ నిబంధనలు పాటించాలి

హాలియా, ప్రభాతవార్త, మే 8:



అనుముల మండలంలో విత్తనాలు ఎరువులు, పురుగు మందులు విక్రయం చేస్తున్నటువంటి డీలర్లు నియమ నిబంధనలు పాటించాలని హాలియా ఎస్ ఐ సతీష్ రెడ్డి, అనుముల మండల వ్యవసాయ అధికారి సరితలు అన్నారు. గురువారం ఎరువుల దుకాణ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లకు పలు విషయాలలో సలహాలు సూచనలను అందించారు. ముఖ్యంగా విత్తనాల విక్రయ విషయంలో పాటించవలసినటువంటి నిబంధనలు మరియు రైతులు వారికి అమ్మిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని డీలర్లకు తెలియజేశారు. డీలర్లు తప్పకుండా ధరల పట్టీ ను,నిల్వలు పట్టీ ను దుకాణాలలో మైంటైన్ చేయాలని, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఇన్వైసిస్ షాపులలో మైంటైన్ చేయాలని ఎరువులతో పాటు ఇతర ప్రొడక్ట్స్ ను రైతులకు బలవంతంగా అంటకట్టకూడదని నియమ నిబంధనలు పాటించవలయునని లేని యడల యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.